నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

పీఆర్‌టీయూ గెలుపు చారిత్రాత్మక తీర్పు

నవతెలంగాణ-నల్లబెల్లి



చరిత్రాత్మకమైన జీవోలను తీసుకొచ్చినటువంటి సంఘం పీఆర్ టీయూ అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సంఘాలకు అతీతంగా మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఓటు వేసి గెలిపించినందుకు నల్లబెల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌లు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపును పురస్కరించుకొని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మిఠాయిలు పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గౌని చంద్రశేఖర్, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, డి.శ్రీధర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురం బద్రినాథ్, డి.లౌక్య మండల అసోసియేట్ అధ్యక్షులు బానోతు కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బాలు, మండల మహిళా కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన నమ్రుత

నవతెలంగాణ-నల్లబెల్లి



నేషనల్ స్కాలర్‌షిప్‌కు (ఎన్ఎంఎంఎస్) నల్లబెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉడుత నమ్రుత ఎంపికయ్యారు. పోటీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొని విజయం సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అంబి వసంత అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు జరిపే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో ఉన్నత పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న ఉడుత నమత మంచి ఫలితాలు సాధించి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాలు స్కాలర్‌షిప్ ప్రభుత్వం అందివ్వనుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నమతను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ కుమార స్వామి, శ్రీధర్‌బాబు, సంతోష్‌కుమార్, అన్నాదేవి, బుచ్చన్న శోభారాణి, జ్యోతి, హేము శంకరయ్య, వసీమ సుల్తానా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని లీగల్ సెల్ వాలంటీర్ విజయ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. స్టూడెంట్ లీగల్ లిటరసీ కల్పించుటకు 8, 9, 10 తరగతుల నుండి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలు చొప్పున మొత్తం 30 మంది విద్యార్థులు సభ్యులుగా ఉంటారు. ఈ సమావేశంలో పాల్గొని మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టాల మీద అవగాహన కలిగి ఉండడం వల్ల తన కుటుంబాన్ని రక్షించుకోగలుగుతారన్నారు. ఈసమావేశంలో ఉద్దేశించి లీగల్ సెల్ వాలంటీర్ బి.విజయ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఆపదలు లీగల్ సమస్యలు ఏర్పడినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాగంగా అధ్యక్షులుగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, పాఠశాల సభ్యులు పి.అనిల్ కుమార్, ఎస్.వెంకన్నలు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో పారా లీగల్ సెల్ వాలంటీర్ విజయ, జయరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట మండలంలో మంగలవారం ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు రవితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, పలువురు వర్ధన్నపేట ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇల్లంద గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, నాయకులు పోశాల వెంకన్న, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి బచ్చల స్వామి, ఎండీ.అక్బర్, కుల్ల యాకాంతం, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, గడ్డం సమ్మయ్య, ఎద్దు రాజు, ఎద్దు శ్రీనివాస్, గుంటి కుమారస్వామి, జోగుల పరశరాములు, ఎండీ.దాదాసాహెబ్, బూడిది శ్రీను, దుప్పెల్లి ఏలియా, మంద భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు


నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురంలో మంగళవారం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిల్ల హరీష్, బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, యూత్ అధ్యక్షులు గోదారి రాజు, నాయకులు బాల్లె కొమురయ్య, గోదారి నరేష్, బాల్లె రాజు, అడ్డూరి సోమయ్య, బండి సాయిలు, బిర్రు భాస్కర్, కారింగుల శ్రీనివాస్, బైరబోయిన సంపత్, గోదారి సంపత్, పిడుగు సాంబయ్య బండి రాజు, గోదారి సాయిలు, లాదెల్ల సదయ్య, గోదారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఉచిత వైఫై అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రభుత్వ పాఠశాలకు సంవత్సర కాలం పాటు ఉచిత వైఫై ఉండాలని పూర్వ విద్యార్థులు ఎండి చోటు పాఠశాలకు ఉచితంగా కావలసిన నగదు విరాళాన్ని అందించారు. ఇల్లంద సర్కార్ బడి వజ్రోత్సవ కమిటీ పూర్వ విద్యార్థుల నుండి పాఠశాల అభివృద్ధి కోసం విరాళాలు సేకరిస్తుంది. ఇందులో భాగంగా పూర్వ విద్యార్థి ఎండీ. చోటు స్పందించి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా వారి పై అభిమానాన్ని చాటుతూ ఇల్లందలోని ప్రభుత్వ పాఠశాలకు సంవత్సర కాలం పాటు నెట్‌వర్క్ పొందే విధంగా రూ.8500లు విలువచేసే వైఫై కనెక్షన్ అందించారు. పాఠశాల వజ్రోత్సవ కమిటీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా నాగరాణి, ఎంఈవోగా శివరాజులు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. సమసమాజ స్థాపనలో ఉపాధ్యాయులే కీలకమన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు లలితకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఏపీపీ చైర్ పర్సన్ నీరటి జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిని, రామస్వామి, నవీన్, ప్రసాద్, కిషన్‌లు పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలుగా నాగరాణి, ఎంఈవోగా శివరాజ్‌లు వ్యవహరించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి
- ప్రజా సమస్యలపై ఉద్యమాలు ఉధృతం చేస్తాం
- సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-వరంగల్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జి.నాగయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రైల్వే కోచ్‌లకు నిధులూ ఇటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు రూ.11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌ను పునర్‌సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు రూ.500లు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మిర్చి పంటకు కింటాకు రూ. 25వేలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు రూ.12 వేలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పె ట్టబోయే బడ్జెట్‌లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా కొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, ఆరూరి కుమార్, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, బషీర్, దుర్గయ్య యారా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

హామీల ఎగవేతకు ప్రభుత్వం ప్రయత్నం..

- రుణమాఫీ, బోనస్, రైతు బీమా నిలుపుదల
- మూడు వేల కుటుంబాలకు అందని పరిహారం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధ్వజం

నవతెలంగాణ-నర్సంపేట



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా హామీలను ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్ది ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రెండు నెలలుగా ధాన్యంపై చెల్లించాల్సిన రూ.438 కోట్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ కౌలు రైతుల విచారణ పేరిట కాలయాపన చేస్తుందని విమర్శించారు. నర్సంపేట నియోజ కవర్గానికి మంజూరైన రెండో విడత పంట నష్టపరిహారం 2630 మంది రైతులకు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దయనీయ పరిస్థితులు కాంగ్రెస్ యేడాది పాలనలో చోటుచేసుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకానికి ఎల్ఐసీ ప్రీమియం రూ.750 కోట్లపైగా చెల్లించకపోవడం వల్ల బాధిత రైతు కుటుంబాలకు సాయం అందని పరిస్థితి నెలకొన్నదన్నారు. రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన వల్ల ఇప్పటికే 476 కోట్ల మంది రైతులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యజమాని మృతితో రోడ్డున పడిన కుటుంబ సభ్యులకు బీమా చెల్లించని దుస్థితిలో ఈప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రంలో 3 వేల మంది రైతు కుటుంబాలకు బీమా పరిహారం అందించకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు చనిపోతే నాడు కేసీఆర్ ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ.5లక్షల బీమా పరిహారం పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. 40 లక్షల మంది రైతులకు ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలలో రూ.1450 కోట్ల ప్రీమియంను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఏడాదిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్ఐసీకి సుమారు రూ.750 కోట్లు చెల్లించకుండా బకాయిలు పెండింగ్ పెట్టిందన్నారు. దీనివల్ల 3వేల మంది రైతు కుటుంబాలకు బీమా పరిహారం దక్కకుండా పోయిందన్నారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెల్లించాలని, పూర్తి స్థాయిలో రుణమాఫీ, భరోసా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో హామీల అమలుకై బీఆర్ఎస్ ఆందోళనలు చేపటాల్సి వస్తుందని హెచ్చరించారు.



నాటు సారా రవాణా వాహనాల పట్టివేత

నవతెలంగాణ-నర్సంపేట

నాటు సారా రవాణా చేస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు నిందితులను పట్టుకున్నారు. నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న విస్తృత తనిఖీలలో ఈనెల 2న రాత్రి నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ శివారులో వాహన తనిఖీలను చేపట్టారు. పర్శానాయక్ తండాకు చెందిన బానోతు సమ్మయ్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సారాను రవాణా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకొని అతని ద్విచక్ర వాహనం, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. తెల్లవారుజామున ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామ సమీపంలో వాహన తనిఖీలను నిర్వహించగా నాయక్‌తండాకు చెందిన బానోతు వీరన్న అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తున్నాడని గుర్తించి ద్విచక్ర వాహనంతో పాటు 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈవాహన తనిఖీలలో ఎక్సైజ్ ఎస్సై శార్వాణి సిబ్బంది లింగేశ్వర్, వాజిద్, సురేందర్, స్వర్ణలత, నాగరాజు, దిలీప్, హైమద్, శివరాజు, రంజిత్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో.. వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-నెక్కొండ

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష న్యాయమూర్తి విధించినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ఈనెల 2న నెక్కొండ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా యాసాల ప్రభాకర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ రాగా తనిఖీ చేయగా అధిక మోతాదులో మద్యం సేవించినట్లు నిర్ధారణయినట్లు చెప్పారు. నర్సంపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ ఎదుట ప్రభాకర్‌ను కానిస్టేబుల్ రమేష్ హాజరు పరచగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తికి మూడు రోజుల సాధారణ జైలు శిక్ష తో పాటుగా రూ.1000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. నెక్కొండ ఎస్సై మహేందర్ మాట్లాడుతూ వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, తప్పని సరిగా వాహన పత్రాలు, హెల్మెట్ ధరించాలన్నారు.

కొండచిలువను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మంగళవారం కెనాల్‌లో భారీ కొండచిలువ కనిపించినట్లు స్థానికులు తెలుపగా కొండచిలువను చూడడానికి చుట్టుపక్కల వారు తండోపతండాలుగా వచ్చి తిలకించారు. కొండచిలువ ఉందని తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు మేడపల్లి సెక్షన్ ఆఫీసర్ జి.సోమ, బీట్ ఆఫీసర్ రఘురాం, చంద్రమౌళి, స్నేక్ క్యాచర్ శివ, స్థానిక స్నేక్ క్యాచర్ పిట్టల రమేష్‌లు చాకచక్యంగా పొదలలో చెట్ల మధ్యల ఇరుక్కుని ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేసి మండలంలోని కొండాపురం అడవిలో వదిలివేసినట్లు సెక్షన్ ఆఫీసర్ సోమ తెలిపారు.





మహనీయులను స్మరించుకోవాలి

- పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

భవిష్యత్ తరాలబాగు కోసం కృషి చేసిన నాటి మహనీయులను స్మరించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో వివేకనంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లలో యోగ, వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉందని వివరించారు. భారతదేశం తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని కొనియాడారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే అని తెలిపారు. కాట్రపల్లి గ్రామంలో మహనీయుడు స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తన అవకాశం రావడం సంతోషకరమన్నారు. తదుపరి పెర్కవేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఐత వెంకన్న తల్లి ఉప్పలమ్మ కొండాపురం గ్రామానికి చెందిన పులుగుజ్జ సాయమ్మలు మృతి చెందగా బియ్యం, వంట నూనె అందజేశారు. మైలారం గ్రామానికి చెందిన అబ్బుటి నరసింహారెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించిన రూ.నాలుగు వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రాథోడ్‌నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, చందు రామ్, యూసఫ్, వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి నక్కలపల్లికి చెందిన కీ.శే. మన్నె లక్ష్మయ్య-భాగ్యమ్మల జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు మన్నె బాబురావు-పద్మ మనుమడు సిద్ధార్థ ఆలయ పునర్నిర్మాణానికి రూ.100,116/- (రూ. లక్ష నుట పదహారు) విరాళంగా అందజేశారు. అలాగే మండలంలోని గోపనపల్లికి చెందిన రొడ్డ భిక్షపతి-స్వరూప దంపతులు రూ.5,116లు విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన పంతంగి మల్లయ్య-నరసమ్మలు విరాళంగా రూ.5,116లు, అదే గ్రామానికి చెందిన నాంపల్లి దేశాయి-భాగ్యలక్ష్మిలు ఆలయ పునర్నిర్మాణానికి విరాళంగా రూ.5,116 అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.





ఘనంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్‌ల్ కేకు కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, దేవస్థానం డైరెక్టర్లు దారంపూర్ణ చందర్, బందెల వెంకన్న, బోట్ల వీరస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ నాయకులు నరుకుడు రవీందర్, రాఘవులు, రతన్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, నీరటి ప్రశాంత్, నూనె మణికంఠ, వంగ సాయి, ఎండీ.సుల్తానా, మాజీ జడ్పీ కో-ఆప్షన్ ఎండీ.సర్వర్, మాధవరావు, సొసైటీ డైరెక్టర్లు జూలపల్లి గంగాధర్‌రావు, చాంప్లానాయక్, సీనియర్ నాయకులు చందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జ్ కీరు నాయక్ భాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సనల్ ఇన్‌ఛార్జ్‌గా వరంగల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరునాయక్ బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం ముగియడంతో పర్సనల్ ఇన్‌ఛార్జ్‌కి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన కీరునాయక్ సొసైటీ సీఈవో మోడెం సురేష్, సంఘ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

టీఎన్జీవో డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్జీఓస్ డైరీ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యచేతుల మీదుగా కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు హనుమకొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో అగ్రభాగాన నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ సిటీ, పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, రాముునాయక్, మొయిజ్, లక్ష్మీప్రసాద్, ప్రణయ్, పృథ్వీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్, కార్యదర్శి నరేష్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజ్యలక్ష్మి, సింధూరాణి, పావని, శ్రీలత, గోపికిషోర్, రమేష్, రాజీవ్, అనూప్,అశ్విని, శ్రీనివాస్, సుధాకర్, రజిత, నిఖిల్, రఫీ, వెంకన్న పాల్గొన్నారు.

కూలీలకు ఎక్కువ పనులు కల్పించాలి

- జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్‌రావు



నవతెలంగాణ-దామెర

ఉపాధి హామీ పనుల్లో అధిక సంఖ్యలో కూలీలను పాల్గొనేలా చేయాలని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ ఉపాధి హామీపనుల్లో ప్రతీగ్రామం నుండి 50నుండి100 మంది కూలీలకు ప్రతిరోజు పనులను కల్పిస్తూ వారికి తగిన వసతి ఏర్పాటు చేయాలన్నారు. పౌల్ట్రీ కంపోస్టబెడ్స్‌ని, పశువుల షెడ్లని ఈనెల 20 లోపు పూర్తి చేయాలన్నారు. ఎండలు సమీపిస్తున్నందున నర్సరీలలో రోజుకు రెండుసార్లు నీటిని అందించాలని ఖాళీ బ్యాగుల్లో విత్తనాలు నాటాలని సూచించారు.

ఫారంఫండ్స్, ఫార్మేషన్ రోడ్స్ ఇతర కొత్త పనులను గుర్తించి నచో ప్రపోజల్స్ తమకు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, డిటిసిశ్రీధర్, ఎంపీడీవో గజ్జలవిమల, ఎంపీ ఓ రంగాచారి, ఏపీవో శారద, పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యధిక మార్కులు సాధించాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-పరకాల

ఇంటర్‌మీడియట్ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. నేటి నుండి జరగనున్న ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సమయానికి పరీక్షలకు హాజరై ఒత్తిడికి లోనుకాకుండా, సరైన సమాధానాలతో పరీక్షలు పూర్తిచేసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

6న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లాలోని పింగిలి డిగ్రీ మహిళా కళాశాల వడ్డేపల్లి హనుమకొండలో ఈనెల 6న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తూ తెలియజేశారు. యంగ్ రైటర్స్,యంగ్ ఆర్టిస్ట్,ఫోటోగ్రఫీ,ఉపన్యాసం, సాంస్కృతిక జానపద నృత్యం(గ్రూప్),సైన్స్ ఎగ్జిబిషన్ గ్రూప్ వ్యక్తిగత ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, తృతీయ నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువజన సంఘాలు కళాశాల విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరాలకు 9908069469, 9502449469 లలో సంప్రదించాలన్నారు.

'మెడికవర్' ఆధ్వర్యంలో వరల్డ్ ఒబేసిటీ డే



నవతెలంగాణ-నక్కలగుట్ట

ప్రపంచ ఒబేసిటీ డేను పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, జుంబ డాన్స్ హనుమకొండ ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ ఒబేసిటీ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మారుతున్న జీవనశైలి ఆహార అలవాట్లు, అతిగా ప్రాసెస్ చేయబడిన ఆహారం, శారీరక శ్రమతగ్గడం, జన్యుపరమైన హార్మోన్స్ ప్రభావం వల్ల చిన్న వయసులోనే ఊబకాయంతో బాధపడుతున్నారని, ఇది అనేక తీవ్రమైన వ్యాధులకు కారణం అవుతుందన్నారు.పొత్తికడుపులో పేర్కొని పోయిన కొవ్వు రక్తంలో చక్కర స్థాయిలను నియంత్రించే ఇన్సులిన్ సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుందని, దీని వలన మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్-కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్, డాక్టర్ గిరీష్ లోయ -కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్, డాక్టర్ శ్రవణ్ -కన్సల్టెంట్ నెఫ్రోలాజిస్ట్ డాక్టర్ కార్తీక్ రెడ్డి-కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్, రీజినల్ బిజినెస్ హెడ్ రవికుమార్ పగడాల తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-పరకాల

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మంగళవారం పరకాల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పరకాల మార్కెట్‌లో కొనుగోలు జరుగుతున్న వివిధ ఉత్పత్తులు, క్రయ విక్రయాలు, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. పరకాల మార్కెట్ సందర్శించిన శ్రీనివాస్‌కి పరకాల వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి సాధార ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ , ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవం విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యా శాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించే సమయంలో గల సమస్యలను విద్యార్థులు గుర్తిస్తారని అన్నారు. విద్యార్థులు ఈరోజు పాఠశాలలను చక్కగా నడిపించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వై.విజేందర్‌రెడ్డి, బొద్దిరెడ్డి భగవాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాంపూర్ లోని ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వారికి ఇష్టమైన ఉపాధ్యాయుల వేషధారణలో ఆయా తరగతుల సబ్జెక్టు టీచర్లుగా తరగతులు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా వర్షిత్, ఉపాధ్యాయులుగా శరణ్య అద్విత, వైష్ణవి, వసంత, సాద్విక, వేరొనిక, రక్షిత, సన, ప్రణయశ్రీ వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్ఎం రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, లీల రాణి, లక్ష్మీ, అరుణ, శంశుద్దిన్, స్వర్ణ లత విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు దుప్పటి సాంబయ్యను కాం గ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు ఎండి రంజాన్ అలీ, మడికొండ సంపత్ కుమార్‌లును పరామర్శించారు. గత కొంతకాలంగా సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు సాంబయ్య నువ్వు ఇంటి వద్ద కలుసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కోరతూ ధైర్యం చెప్పారు.

పథకాల అమలులో వసూళ్లు చేస్తే ఉపేక్షించేది లేదు

- ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు
- నిజమైన అర్హులను గుర్తించండి,పథకం అందించండి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగుస్తున్న క్రమంలో నియోజకవర్గానికి 3500 ఇళ్లమంజూరు జరిగాయాని, మంజూరు కొరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ప్రతి డివిజన్ పరిధిలో ఉన్న నిజమైన అర్హులను ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నాయకులు వార్డులలో ప్రతిరోజూ పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు,నాకు నాయకులు వారధిగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా నిర్లక్ష్యం చేసిన,పైసలు వాసులు చేసిన సహించేది లేదు అని అన్నారు.ప్రజలు ఖచ్చితమైన నమ్మకంతో ఓటువేసి గెలిపిస్తే ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మనపై ఉందని వెల్లడించారు.న్యాయ బద్ధంగా అభివృద్ధి, సంక్షేమం కోసమే పనిచేయాలని మనం చేసే మంచిపైన పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వ సహకారం, నాయకుల సమన్వయం, ప్రజలఆశీస్సులతో పశ్చిమనియోజకవర్గం అన్ని సర్వేలలో ఉత్తమ ఫలితాలను రాబట్టిందన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలానే ఉండాలని నాయకులకు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు పేర్కొన్నారు. గడిచిన 14 నెలల్లో జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సమస్యాత్మక గొడవలు, భూ పంచాయతీ సమస్యలపై నాయకులు ఆసక్తి చూపుతున్నారని మండిపడ్డారు. గత పాలకుల పోకడల్ని చూసి ప్రజలు విసిగిపోయారని అన్నారు. నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్, మామిండ్ల రాజు,సయ్యద్ విజయ రాజాలి, మానస రాంప్రసాద్,నెక్కొండ కవిత కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, అంబేద్కర్ రాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్, జిల్లా ఆర్టిఏసభ్యులు పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవిష్యత్ తెలంగాణకు విలువలతో కూడిన విధానచట్టం కావాలి

- ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కే.శ్రీనివాస్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవిష్య తెలంగాణకు విలువలతో కూడిన విధాన చట్టంకావాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కే.శ్రీనివాస్ అన్నారు. విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆచార్య బి.జనార్ధన్‌రావు 23వ వార్షిక స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ప్రధానవక్తగా విచేసి 'తెలంగాణ ఆఫ్టర్ ఏ డెకదే ఎమర్జింగ్ పొలిటికల్ అండ్ సోషల్ సినరియస్' అనే అంశంపై అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. గొప్పతాత్త్విక సిద్ధాంతకర్త ఆచార్య బి.జనార్ధన్‌రావు అని, ఆయన సమగ్ర అభివృద్ధితో కూడుకొని ఊహించిన తెలంగాణ రూపకల్పన చేశారన్నారు. ఆయన ఊహకు అనుగుణంగా జరుగలేదన్నారు. తెలంగాణా రాష్ట్ర డైనమిక్స్ మారుతున్నాయన్నారు. మూడవవర్గం ఏమర్జ్ అవుతుంది అన్నారు. తెలంగాణ గ్రామాలు డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్‌యాప్‌లు వ్యసనాల బారినపడి బలవుతున్నారన్నారు. ఉపాధి-అవకాశాల మధ్య అగాధం పెరిగింది అన్నారు. చిరు వ్యాపారుల్లో ఉత్తరాది వారి ప్రాభల్యం పెరిగిందని దీని నివారణకు జోక్యం, భద్రత అవసరమన్నారు. ప్రభుత్వాలు అ దిశగా ఆలోచించాల న్నారు. దేశ రాజకీయలకు భిన్నంగా తెలంగాణ కొనసాగుతుంది హింస పెరిగింది, అందరి బాగుకోసం, భవిష్యత్ తెలంగాణ కోసం తెలంగాణా ఉద్యమ సమాజం పునర్ ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బియ్యాల జనార్ధన రావు మెమోరియల్ ఫౌండేషన్ బాధ్యులు ఆచార్య ఈ.రేవతి, అకాడ్రామ్య కే. మురళి మనోహర్, ఆచార్య నరేంద్ర బాబు తో పాటు బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగుల తో కలిసి జరుపుకున్నారు. మానసిక వికలాంగుల మధ్య లో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.. మనోవికాస కేంద్రంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నారుల మధ్య కేక్‌కట్ చేసి పుట్టినరోజు చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన పుట్టినరోజు కానుకగా చిన్నారులకు బహుమతులను అందించారు. వారి ఆలనా పాలన చూచుకొనుటకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మదన్ గౌడ్, శ్రీరాములు, చరణ్, కార్యకర్తలు మానసిక పిల్లలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

లార్డు వృద్ధాశ్రమంలో అన్నదానం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదినాన్ని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లుశ్రీను యాదవ్ ఆధ్వర్యంలో బీమారం పలివేల్పులలోని లార్డు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగాల ప్రేమ్‌కుమార్, నాయకులు మార్కరాజు, సంగాల పరమేష్, సంగాల చిట్టి బాబు, పెండ్యాల వీనస్, మిల్క్ ప్రకాష్, అల్లం సన్నీ, కొడారి మహేష్, సంగాల అశోక్, రవి, సత్యం పాల్గొన్నారు.

సహృదయ వృద్ధాశ్రమంలో ...

ఎన్జీవోస్‌కాలనీ : హనుమకొండ జిల్లా ప్రశాంత్‌నగర్‌లోని సహృదయ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు వృద్ధులతో కలిసి మంగళవారం పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు అన్నంవడ్డించి పండ్లుపంపిణీ చేశారు.అ నంతరం వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు జరుపుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో దంపతులను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధుల మధ్య లో పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం తన తల్లిదండ్రుల మధ్యలో చేసుకున్నట్లుగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ల ప్రధానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ పట్టణ పరిధిలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో అబా కస్ మెంటల్ అర్థమెటిక్స్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్స్ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ మాజీ వీసీ వంగాల గోపాల్‌రెడ్డి, పాఠశాల డైరె క్టర్ డాక్టర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి పాల్గొన్నారు. ముఖ్యఅతిథి వంగాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మ్యాథమెటిక్స్‌అనే సబ్జెక్టు ప్రతిరంగంతో ముడిపడి ఉందని మ్యాథమెటిక్స్ పట్ల పిల్లలకు ఆసక్తి కలిగించడం కొరకు అబాకస్‌క్లాసెస్‌ను ఏర్పాటు చేసిన పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. మ్యాథమెటిక్స్ లో భాగంగా మెంటల్ ఎబిలిటీ, అర్థమెటిక్, రీజనింగ్ వంటి సబ్జెక్టుకు సంబంధించిన అంశాలు ఈ రోజుల్లో ప్రతీ పోటీ పరీక్షలో ఉద్యోగం సాధించడానికి ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పాఠశాలడైరెక్టర్‌రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో మ్యాథమెటిక్స్ పట్ల ఉన్న భయం పోగొట్టడం కోసం సులువుగా అర్థం చేసుకోవడం కోసం ఈ అబాకస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అబాకస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పథకాలు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి, ఉ పాధ్యాయులు,అబాకస్ ట్రైనర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఏ ఫలితాల్లో చేరాల సిరికి ఆల్‌ఇండియా 35వ ర్యాంకు



నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి వెలుబడిన సిఏ ఫలితాల్లో ఆల్ ఇండియా లెవెల్లో 35వ ర్యాంకు సాధించింది. ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహించే ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది జనవరిలో సీఏ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించగా కమలాపూర్ కు చెందిన చేరాల రాజ్ కుమార్ - సరస్వతి దంపతుల కుమార్తె చేరాల సిరి సహస్ర పరీక్షలకు హాజరై సీఏ ఇంటర్మీడియట్ బోత్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో 35వ ర్యాంకు సాధించి ఔరా అనిపించింది. అంతే కాకుండా గతములో రాసిన ఇంటర్మీడియట్ పరీక్షల్లోనూ సిరి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది.

సిరికి ఆలిండియా 35వ ర్యాంకు రావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాగా బంధువులు స్నేహితులు సిరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆడపిల్లలకు అండగా నిలుద్దాం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆడపిల్లలకు అండగా నిలిచి రక్షించి చదివిద్దామని సర్వోదయ యూత్ ఆర్గనైజర్ కవి రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో కవిరాజు మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. తల్లిదండ్రులు ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడం, వారిని తప్పకుండా డిగ్రీ వరకు చదివించాలని కోరారు. గర్భిణీ సమయంలో ఆడపిల్ల అని నిర్ధారించుకొని అబార్షన్ చేయడం నేరమన్నారు. తమ పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సంతోష్ హాజరై మాట్లా డుతూ బాల్య వివాహాలు చేయడం నేరమని అలా చేసినవారికి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ శ్రావణ్‌కుమార్, సర్వోదయ సూపర్వైజర్ రవీందర్, డాక్టర్ గణపతి, డాక్టర్ చైతన్య, హెచ్ ఎస్ సంపత్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ హనుమకొండ మున్సిపల్ యూనియన్



నవతెలంగాణ-నయీంనగర్

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 7న కాజీపేట, హసన్‌పర్తి, మార్చి 8న హనుమకొండలో జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో మున్సిపల్ మహిళా కార్మికులందరూ పెద్దఎత్తున పాల్గొనాలని సీఐటీయూ మున్సిపల్‌యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి. ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సోమవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా 1910నుండి క్రూరమైన దోపిడీ, అణిచివేత, అమానవీయ పరిస్థితులకు, యుద్ధాలకు వ్యతిరేకంగా, మహిళలకు ఓటు హక్కు కోసం ప్రారంభమై, నేటి వరకు మహిళల హక్కుల కోసం, మహిళల పట్ల వివక్షకు వ్యతిరేకంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు.

అన్నిరంగాలలో మహిళలకు సమాన పనికి, సమాన వేతనాలు అమలు చేయాలని, మహిళా కార్మికులకు, స్కీం వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని, 45వ ఐఎల్‌సి సిఫారసుల ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని మహిళా కార్మికులందరికీ ప్రసూతి సెలవు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మహిళా నాయకురాలు మంద సువర్ణ, గొర్రె రేణుక, వి.సువర్ణ, నాయకులు వెంకన్న, నరేష్, సాగర్, వై.బాబు, ఎం.అనిల్, సతీష్, సునీల్, రాజు, రోహిత్, మంద చిన్ని, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట



నవతెలంగాణ-నక్కలగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నాటి సీఎం కేసీఆర్ మైనార్టీలకు పెద్దపీట వేశారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రంజాన్ సందర్భంగా సిటిజెన్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం మహిళలకు మంగళవారం నిత్యావసర సరుకులను బీఆర్ఎస్ నాయకులు అబ్బు ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో సర్వమత సౌభ్రాతృత్వం విలసిల్లుతుందని, మతసామరస్యానికి, పరమత సహనానికి తెలంగాణ నెలవని, కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశారన్నారు. అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్‌రెడ్డి స్వరూపరాణి, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మహమ్మద్ బ్రూహాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు విద్యార్థులు కృషి చేయాలి

- హనుమకొండ ఎంఈఓ రాజిరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నా రు. మంగళవారం భీమారం, చింతగట్టు గార్డెన్‌లో ఆదిత్య డీజీ స్కూల్ ఫేర్వెల్ పార్టీ వేడుకలు పాఠశాల చైర్మన్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈఓ ఎర్ర రాజిరెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. కరస్పాండెంట్ కట్కూరి రాజిరెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటుసాంస్కృతిక, శాస్త్రీయ, క్రీడారంగాలపై విద్యార్థులకు అవగాహన కలిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్ కిరణ్, ఉపాధ్యాయురాలు సంధ్య జ్యోతి, రమ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం

- ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారి రాంధన్



నవతెలంగాణ-ధర్మసాగర్

నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ పాఠశా ల ఉపాధ్యాయుల ధ్యేయమని ధర్మసాగర్ ఎంఈఓ డాక్టర్ రాంధన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం హెచ్ఎం ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల దృశ్యమాలిక ది క్రియేటివ్ నెక్సస్ ఆవిష్కరించారు. అనంతరం వారు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సజనాత్మక కార్యక్రమాలు,విద్యార్థుల నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఉపయోగపడుతాయి అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని, అదే ఉపాధ్యాయుల ప్రస్తుత తక్షణ కర్తవ్యం కావాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న టాలెంట్స్ ను అభినందిస్తూ విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకుని ఆకాశమే హద్దుగా ఎదుగాలని అన్నారు. హెచ్ఎం ఉమా, భాగ్యలక్ష్మిలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అతిథులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ,రాజమ్మ కిరణ్మయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి కింద పడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బైకు అదుపుతప్పి కింద పడిన వ్యక్తి తీవ్ర గాయాలపాలై మృతి చెందిన ఘటన హసన్‌పర్తి మండలం కోమటిపల్లిలోని, నిరుప్‌నగర్ తండా సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఉనికి చెర్ల ప్రధాన రహదారిపై మంగళవారం యాక్సిడెంట్ జరిగింది .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన కడుగుల రవి (60)బైక్ పై హన్మకొండకు వెళ్తుండగా ఒకసారిగా వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు దీంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. కాగా గత ఆరు నెలలలో ఇదే స్థలంలో ఐదుగురు చనిపోవడం గమనార్హం.

108 అంబులెన్స్ వినియోగంపై అవగాహన



నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్రంలోని తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి వినయ్ ఆధ్వర్యంలో ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలకు 108 అంబులెన్స్ పై భూపాలపల్లి జిల్లా 108 వాహనాల మేనేజర్ మెరుగు నరేశ్‌యాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108అంబులెన్స్ ఏవిధంగా ఉపయోగించుకోవాలో, దాంట్లో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. 108 సర్వీస్, 102 సర్వీస్, అదేవిధంగా, నియో నటల్ సేవలు ఎఫ్ హెచ్ ఎస్ (పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది, 108 స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్,పైలట్ సంపత్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో బీరెల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రతిభ



నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్రస్థాయి 7వ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు, షోటో ఖాన్ కరాటే అకాడమీ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం మేడారంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో బీరెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పథకాలను సాధించి సర్టిఫికెట్లు పొందారు. ఈ సందర్భంగా బీరెల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందుకిషోర్, కరాటే మాస్టర్ నాలి స్వామి మాట్లాడుతూ కరాటే విద్యార్థి దశ నుండి పొందడం వల్ల ఆత్మ రక్షణతో పాటు శారీరక ధృఢత్వం చేకూరుతుందన్నారు. పాఠశాల తరపు నుండి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ నాలుగు స్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలి

వైద్యాధికారి డాక్టర్ స్వాతి

నవతెలంగాణ-గణపురం

ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెల్పూర్ స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నేషనల్ కమ్యూనికేబుల్ డిసీజెస్ బిపి, షుగర్ పేషంట్లకు అందుతున్న సేవల గురించి తెలుసుకొని వారికి అందించే మందుల గురించి తెలుసుకున్నారు. బిపి షుగర్ పేషెంట్లను గుర్తించి సకాలంలో మందులు అందించాలన్నారు. 30ఏండ్లకు పైబడిన వారికి తప్పనిసరిగా బీపీ. షుగర్ పరీక్షల నిర్వహించి వారికి సకాలంలో మందులు ఇవ్వాలన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రిస్క్రీనింగ్ కూడా చేయాలని కోరారు. వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలకి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓఆర్ఎస్ ద్రవం గురించి వివరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి స్కూళ్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యేంద్రనాథ్, విజయ్ కన్సల్టెంట్, కృష్ణవేణి, శ్రీనివాస్ విజయలక్ష్మి హెల్త్ సూపర్వైజర్స్ పరమేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంలు పోచమ్మ విజయ, అనసూయ, కళావతి, రజిత, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రేగొండ మండలం కొడవటంచలో ఈ నెల 9నుండి 26వ తేది వరకు జరుగనున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్అండ్‌బీ, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహోత్సవాల సమయంలో ప్రత్యేక విధులు నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ మరియు గూడప్పల్లి-కొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ల పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చు పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ మరియు భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డీవో రవి, డీఎస్పీ సంపత్‌రావు, ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడేది తరగతి గదిలోనే..

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దబడేది తరగతి గదిలోనే అని ఎంఈఓ కొడపాక రఘుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలల్ని ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని శ్రద్ధగా విని విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. సందర్భంగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులుగా పుల్ల హర్షవర్ధన్, ఎంఈఓగా వెల్దండి సహస్ర, డిఈఓగా మొగుళ్ళ సాయి చరణ్,లు వ్యవహరించారు. వారి బోధన విధానాన్ని చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా తుపాకుల వందన, గడ్డం శంకర్, కుచనపల్లి శ్రీనివాసులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, సరళాదేవి, నీలిమారెడ్డి, విజయలక్ష్మి, ఉస్మాన్అలీ తదితరులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల సేకరణ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల సేకరణ మంగళవారం నాటికి 30రోజుకు చేరుకుంది. గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుంది. ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేటతో పాటు బసవరాజుపల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశింధవ్‌పేట గ్రామంలో దాదాపు 200 మంది ఈ గోటి తలంబ్రాల కార్యక్రమానికి ముందుకు వచ్చారని ఉమామహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

నేటి నుండి ఈ నెల 25 వరకు నిర్వహణ
జిల్లాలో 8పరీక్ష కేంద్రాలు...
పరీక్షలు రాయనున్న 3615 మంది విద్యార్థులు..
220 మంది ఇన్విజిలేటర్లు
144 సెక్షన్ అమలు.. సీసీ కెమెరాల నిఘా
ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష





నవతెలంగాణ-భూపాలపల్లి

2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుండి ఈ నెల 25వ తేదీ వరకు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధమయింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పరీక్షలు సజావుగా సాగడానికి, విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వివిధ శాఖల అధికారులతో ఫిబ్రవరి 28న కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేశారు. పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్, పోస్టల్ శాఖల అధికారులకు వారి విధులు, బాధ్యతల పట్ల మార్గనిర్దేశం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది. ఉండాలని, వేసవి కావడంతో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌ కర్యాలకు లోను కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.

విద్యార్థులకు సమయానికి హాజరు కావాలి

ఇంటర్మీడియట్ పరీక్షలు 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు 8.30 వరకే ఆయా సెంటర్లకు చేరకునేలా జాగ్రత్తలు చూసుకోవాలి. విద్యార్థులు సమయ పాలన పాటించాలి. సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణలో పరీక్షలు నిర్వ హించ బడుతాయి. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలి.



ఇంటర్మీడియట్
నోడల్ అధికారి వెంకన్న

పరీక్ష కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సులు..

జిల్లాలోని ఐదు మండలాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయి. ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లడానికి ఆర్టీసీ బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచినట్టు డీఎం ఇందు తెలిపారు. సాధారణంగా వెళ్లే బస్సుల సమయసారిణిని సవరించి విద్యార్థులకు అనుగుణంగా పరీక్ష కేంద్రాల వద్దకు 8గంటల వరకే తీసుకువెళ్లేలా చర్యలు చేపట్టారు. కాళేశ్వరానికి వెళ్లే బస్సులను ఉదయం 6గంటల వరకు 15నిమిషాలకోకటి చొప్పున ఉండేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మహదేవపూర్, కాటారం వెళ్లే విద్యార్థులు సైతం వెళ్లడానికి సులువుగా ఉంటుంది. పలిమెల, పెద్దమ్మపేట నుంచి విద్యార్థులు రావడానికి ఉదయం 6గంటలకు బస్సు ఏర్పాటు చేశారు.

జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలు..

జిల్లాలో 8పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తేజస్విని జూని యర్ కళాశాల ఉన్నాయి. చిట్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు జీఎంఎస్ సీ ఉంది. కాటా రం, తాడిచర్ల, మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు గంగారంలోని ఎంజేపీస్సీ కళాశాల ఉన్నాయి.

హాజరుకానున్న 3,615 మంది విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు 3,615 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇంటర్ ఫస్టియర్లో 1,820 మంది, సెకెండియర్లో 1,795మంది పాల్గొననున్నారు. 220 మంది అధ్యాపకులు ఇన్విజిలెటర్లుగా విధులు నిర్వర్తించనున్నారు. ప్రతి సెంటరకూ ఒక చీఫ్ సూపరింటెండెంట్ చొప్పున 8మందిని నియమించారు.

ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ మరియు మార్గదర్శకాల అమలును పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగానున్నాయని,పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. విద్యార్థుల సౌకర్యం 8008878060 ఫోన్ నంబర్‌తో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, విద్యార్థులకు కావాల్సిన సమాచారం కొరకు ఫోన్ నంబర్‌కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని కలెక్టర్ సూచించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరగడానికి జిల్లా కమిటీని కూడా ఏర్పాటు చేశారు. పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ కచ్చితంగా అమలు చేసేలా చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం సురక్షిత మంచినీటిని ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచారు.

మొక్కజొన్న రైతుకు దిక్కెవరు..?

నకిలీ విత్తనాలతో రైతు కుటుంబం ఆందోళన
ఆత్మహత్యే శరణ్యమంటున్న రైతు చల్లా సీతారాములు





నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూర్ (పిఏ) గ్రామానికి చెందిన చల్ల సీతారాములు అనే రైతు సింజెంటా మొక్క జొన్న విత్తనాలు (సీడ్) వేసి దిగుబడి రాక 20ఎకరాల పంట నష్టపోయాడు. సీడ్ ఏజెంట్ మొక్కజొన్న పంట దిగుబడి ఎక్కువ వస్తుంది, పంట ప్రారంభం నుండి, పంట కోత వరకు పెట్టుబడి పెట్టి, క్వింటాకు రూ.3600 కొనుగోలు చేస్తానని చెప్పడంతో రైతు నమ్మి విత్తనం వేశాడు. దిగుబడి రాక పంటనష్టం జరిగితే ఎకరాకు 70వేలు ఇస్తాననడంతో నమ్మి వేశాడు. 4 నెలలకు కోతకు వచ్చినా 5వ నెల గడుస్తున్నా పంట చేతికి రాకపోగా ఏజెంటు పట్టించుకోకవడంతో కోతకు వచ్చిన కంకిని రైతు విప్పి చూడగా అందులో గింజ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలని తెలుసుకుని సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా న్యాయం జరగడం లేదని సీతారాములు కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుని జరిగిన నష్టానికి పరిహారం అందించేలా సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని చల్లా సీతారాములు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. సింజెంటా మొక్కజొన్న నకిలీ సీడ్స్ తాడ్వాయి మండలవ్యాప్తంగా సుమారు 800 ఎకరాల నుండి, వెయ్యి ఎకరాల వరకు ఇచ్చారని సమా చారం. ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండలల్లో కూడా వేయిల ఎకరాల్లో నకిలీ విత్తనాల భారిన పడిన రైతులు ఉన్నట్లుగా సమాచారం. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నకీలు విత్తనాల ఏజెంట్‌లపై చర్యలు తీసుకోని నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఏజెన్సీ ప్రాంత రైతులు వేడుకొంటున్నారు.



ఈ నెల 6న మిర్చి రైతుల జిల్లా మహాసభ

రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 6న వెంకటాపురం మండల కేంద్రంగా జరిగే మిర్చి రైతుల జిల్లాస్థాయి సదస్సును రైతాంగం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన అనేక గ్రామాలు పర్యటించి మిర్చికల్లాలను సందర్శించి రైతాంగం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 25వేల ఎకరాలపైగా రైతులు మిర్చి పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. గత రెండేండ్లుగాకనీస గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రకృతిలో వచ్చే మార్పులు వైరస్ నల్లి తెగులుతో పాటు దిగుబడి రాకపోవడంతో మిర్చి రైతులను కుంగదిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 20కింటాలు పండించిన రైతులను వేళ్లపై లెక్కపెట్టొచ్చని అన్నారు. మిర్చిసాగుకు ఎకరానికి రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు పెట్టుబడులు అవుతున్నాయని రైతాంగం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి కింటాకు రూ.25వేలు ప్రభుత్వమే చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోట నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహ చారి, రైతు సంఘం నాయకులు జిమ్మిడి బాబురావు, రాములు ,ప్రవీణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



నవతెలంగాణ-ములుగు

అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సంతకం మినీ అంగన్వాడి టీచర్స్‌ను మెయిన్ అంగన్వాడీ టీచర్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ సంతకం చేసింది. కానీ పెరిగిన జీతం కాకుండా పాత పద్ధతిలోనే జీతం ఇస్తున్నారని, వారికి గత 11నెలలుగా పెండింగ్లో ఉన్న మినీ అంగన్వాడిల ఏరియర్స్ వేతనాలను విడుదల చేయాలని, పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని హైదారాబాద్ ప్రజా భవన్ ప్రజావాణి లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరుతున్న మినీ అంగన్వాడీలను వెంకటాపురం, ములుగు, పస్ర, తాడ్వాయి, కన్నయ్యగూడెం, వెంకటాపూర్ తదితర మండలాల్లో ముందస్తు అక్రమ అరెస్టులు చేశారని, మినీ అంగన్వాడీలతో పాటు మేయిన్ అంగన్వాడీలను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించారని హేయమైన చర్య అన్నారు. అంగన్వాడీలపై నిర్బంధ కాండను ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీలను అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకోండి అని ప్రభుత్వమే చెప్పి వెళ్తున్న వారికి అరెస్టు చేయడం శోచనీయం అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి తప్ప ఆరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం, నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నా సంగతి ప్రభుత్వము గ్రహించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో ప్రేమాకుమారి, పద్మ, భాగ్యలక్ష్మి, రేణుక, సరిత, సూరమ్మ, వెంకటరమణ, సంధ్య, రజిత, యశోద, రత్న, భవాని, సుజాత, పార్వతి, నరసమ్మ, విజయ తో పాటు జిల్లా వ్యాప్తంగా 110 మంది ఉన్నారు.



కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపు


మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు అన్నారు. మేడారం గ్రామంలో ఆదివారం షోటోకాన్ కరాటే-2025 రాష్ట్రస్థాయి కుంగుఫూ కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన కస్తూరిబాగాంధీ విద్యాలయం విద్యార్థినిలను(కేజీబీవీ) సర్టిఫికెట్లు అందజేసి సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, ప్రిన్సిపాల్, కరాటే మాస్టర్ మంకిడి ఎర్రయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు అనుకోని సమయాల్లో ప్రత్యర్థి వర్గాలను ఎదుర్కొనే సత్తా సాధించుకోవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతినిత్యం వీలును బట్టి గ్రంథాలయాలను సద్వినియోగం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇర్ప పుష్పనీలా, కరాటే మాస్టర్ మంకిడి ఎర్రయ్య, ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లను పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌జీ



నవతెలంగాణ-ములుగు

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌జీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్‌జీ అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5వేల మంది ప్రార్థనలో హాజరు అవుతారని,అన్ని మండల కేంద్రాల్లోని ఈద్గాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్జీ రహమతుల్లా బేగ్, హజీ ఆబ్దుల్లాహ్ బిన్ ఆహ్మద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, ఆబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

జనగామ

బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

సాగునీరు అందించి పంటలను కాపాడాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మహేందర్



నవతెలంగాణ-జనగామ

రైతులకు సాగునీరు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) రఘునాథ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతుల పండించిన పంటలు యాసంగి సీజన్లో వేసిన పంటలు దెబ్బ తినకుండా సాగునీరు అందించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండలకమిటీ ఆధ్వర్యంలోతహసిల్దార్ మోహిన్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మండల పరిధిలో ఎండిపోతున్న పంటలపై రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి దేవాదుల రిజర్వాయర్ల నుండి సాగునీరు అందించాలన్నారు. ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అశ్వరావుపల్లి రిజర్వాయర్ గోదావరి జలాలు పంపింగ్ చేయాలన్నారు. నీటిపారుదల శాఖ ప్రభుత్వ అధికారులు స్పందిస్తే పంటలకు సాగునీరు అందుతుందన్నారు. దేవాదుల కాలువలు చెట్లు, మట్టితో నిండి ఉన్నాయని, వాటిని క్లియర్ చేసి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పొదల లవకుమార్, చిట్యాల నరేందర్, బీరయ్య, సోమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

నవతెలంగాణ-పాలకుర్తి

నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పరీక్ష కేంద్రం సిఎస్ సందరాజా స్వరూప తెలిపారు. మంగళవారం సి ఎస్ స్వరూప మాట్లాడుతూ పాలకుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పరీక్షాకేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నిఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి సంవత్సరం 268 మంది, ద్వితీయ సంవత్సరం 260 మంది ఒకేషనల్ తో కలిపి విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఉదయం 9 లను మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. 9:05 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రానికి అనుమతిస్తామని, నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు



నవతెలంగాణ-బచ్చన్నపేట

గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ అబ్బయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పోచన్నపేటకు వెళ్ళే దారిలో సబ్‌స్టేషన్ వెనకాల ముగ్గురు వ్యక్తులు కొల్లూరు దుర్గాప్రసాద్, కొల్లూరు సంజీవ్, ముద్దంగుల ఆంజనేయులు గంజాయి సేవిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకోవడంతో ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి రూ.6వేల విలువైన 120 గ్రాముల ఎండుగంజాయి, తాగడానికి ఉపయోగించిన బంగు బాటిల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యం పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలన్నారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నర్మెట్ట ఎస్సై హమీద్ బచ్చన్నపేట పీసీ రాకేశ్, తిరుపతి, తిరుపతిరెడ్డి, వినయ్‌లను అభినందించారు.

సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని బండ్ల గూడెం కేజీబీవీలో ఐఐటి గాంధీనగర్ గుజ రాత్ వారి సహకారంతో సైన్స్ మ్యాథ్స్ సబ్జెక్టుకు సంబంధించిన కి ట్టును మంగళవారం పంపిణీ చేశా రు. జిల్లాలోని 12 కస్తూర్బా గాంధీ పాఠశాలల సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు జూమ్‌లింకు ద్వారా గత సోమ గురువా రాల్లో అవగాహన కల్పించారు. నవీన్, రవీందర్, ఉమారాణి లలిత, డిఆర్పిలుగా వ్యవహరించారు. జిసిడిఓసియా ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీడికల్ దేవాలయం భూములకు వేలం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని జీడికల్ గ్రామంలో శ్రీ జిడికంటి వీరాచల శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం ఆధీనంలో గల 72ఎకరాల 2 గుంటల విస్తీర్ణం గల భూమిని మంగళవారం వేలం నిర్వహించగా 8మంది డిపాజిట్‌లు కట్టి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో అత్యధిక వేలం పాట పాడి రూ.2లక్షల 45వేలకు చందేపల్లికి సుధగాని జయరాములు గౌడ్ మూడేళ్ల వరకు కౌలు కాస్తు చేసుకునే హక్కు పొందారు. గత సంవత్సరం పాట 2లక్షల 34వేలు గత సంవత్సరం కంటే 11వేలు ఎక్కువ రావటం జరిగింది. కొల్లూరు గ్రామంలో గల స్వామి వారికి సంబంధించిన 1ఎకరం 27గుంటల విస్తీర్ణంగల భూమివేలం పాట నిర్వహించగా ఈ వేలం పాటలో 3 డిపాజిట్లు కట్టి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో కొల్లూరు గ్రామానికి చెందిన తెడ్డు భిక్షపతి రూ.3,500లకు మూడు సంవత్సరాల వరకు కౌలుకాస్తు చేసుకునే హక్కు పొందారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఉప్పలమ్మ దేవస్థానం జనగాం ఈఓ కొండ బోయిన రాములు, ఈఓ చిందం వంశీ, రికార్డ్ అసిస్టెంట్ భరత్, మల్లేష్ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్



నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు వేసవిలో విద్యుత్ సమస్యకు అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల 133 కెవి సబ్ స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. సబ్ స్టేషన్ సామర్థ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ వ్యవసాయరంగానికి నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. లక్ష్మీనారాయణపురంకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పాలకుర్తి సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం గల రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, ఒక్క 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరిపోతుందని, అత్యవసరానికి ఉపయోగించుకునేందుకు మరో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉందని విద్యుత్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదనపు సామర్థ్యం పెంచడంలో విద్యుత్ శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్, సబ్ ఇంజనీర్లు రామకష్ణ,రాకేష్,రాంబాబు, మన్విత, లైన్ ఇన్స్పెక్టర్లు మహేందర్ రెడ్డి, పూజారి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

భయాన్ని తొలగించుకుని ప్రాధాన్యత అంశాలపై దృష్టి పెట్టాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-పాలకుర్తి

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థిని, విద్యార్థులు భయాన్ని తొలగించుకునేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు మంగళవారం మండల కేంద్రంలో గల బషార ఫంక్షన్ హాల్ లోమండల విద్యాశాఖఅధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన విజయోస్తు కార్యక్రమంలో భాగంగా ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నదని ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఆరున్నర గంటలు నిద్రపోవాలని, అప్పుడే మెదడు పని తీరు మెరుగ్గా పనిచేస్తుందని, చదివినవి గుర్తుంటాయన్నారు. సమయానికి తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలని, సురక్షిత తాగునీరు సేవించాలని, ప్రతి రోజూ రివిజన్ చేసి పరీక్షలకు సన్నద్ధం కావాలని, చేతిరాత ద్వారా ప్రదర్శన నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. 10 పరీక్షల్లో 100శాతంఫలితాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రానున్న ప్రీ-ఫైనల్ పరీక్షలు ఎంతో కీలకమని, ఆ పరీక్షలను సమయానుగుణంగా రాయాలని, ఇచ్చిన 3 గంటల్లో మూడు సెక్షన్ ల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, బిట్ పేపర్ కూడా పూర్తిచేయాలన్నారు. విజయోస్తు గణితం స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ లోని అన్ని అంశాలను క్షుణ్ణంగా సాధన చేయాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, చురుకైన పద్ధతిలో పరీక్షలకు సిద్ధం కావాలని, తెలివిగా వ్యవహరించాలని తెలిపారు, వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ఎక్కువ దష్టి సాధించినప్పుడే పది ఫలితాల్లో ప్రతిభను కనబరుస్తారని తెలిపారు, భయాన్ని వీడాలని, ఉన్న ఈ తక్కువ సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వథా చేయరాదని, వంద శాతం ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా చదవాలని సూచిస్తూ, విద్యార్థులందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల భయాన్ని విద్యార్థుల్లో నుంచి తొలగించే విధంగా కౌన్సెలింగ్ కోసం ఉపాధ్యాయులను నియమించుకోవాలన్నారు. కౌన్సిలింగ్ ద్వారా ఉత్ప్రేరణ కలిగించాలని, ఏదైనా సబ్జెక్టులో వెనుకంజలో ఉండే విద్యా ర్థులను దత్తత తీసుకొని వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చదివించాలని, అందుకు తగిన ప్రణాళిక కార్యాచరణనుతయారుచేయాలని ఉపాధ్యాయులకు, అధికారులకు సూచించారు.

గణితంలో నాకు ఎక్కువ మార్కులు వచ్చాయి ...

గణితంలో నాకు ఎక్కువ మార్కులు వచ్చాయని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. నేను 9వ తరగతి చదువుతున్న సమయంలో మధ్యలోనే అక్టోబర్ నెలలో ఉద్యోగరీత్యా నాన్నకు వేరే ఊరికి బదిలీ అయిందని తెలిపారు. నేరుగా పదవ తరగతిలో చేరానని తెలిపారు. పరీక్షలకు ఎక్కువ సమయం లేనందున గణితంలోని అత్యంత ముఖ్యమైన అంశాలను సాధన చేశానని, అంతకుముందు సంవత్సరం పదవ తరగతి ప్రశ్నాపత్రాలను రివిజన్ చేశానని తెలిపారు. పదవతరగతి వార్షిక పరీక్షల్లో 600 మార్కులకు 530 మార్కులు సాధించానని వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగిస్తూ ప్రోత్సహించారు. విద్యార్థిని, విద్యార్థులతో మమేకమైన కలెక్టర్ గణితంలోని పలు అంశాలపై ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ ప్రశ్నలకు విద్యార్థులు సమాధానమిస్తూ గణితంలో గల గ్రాఫ్స్, మెన్సురేషన్, పాలినామియల్స్, స్టాటిస్టిక్స్, సెట్స్, తదితర అంశాల గురించి వివరించారు. అంతకుముందు కలెక్టర్‌కు స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు. అనంతరం మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మహాత్మహెల్పింగ్‌హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ 668 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓరాములు, ఏఎంఓ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, హెచ్ఎంలు పాయం శోభారాణి, రమేష్, వెంకటేశం, దేవేందర్, ప్రవీణ్ కుమార్, నరేందర్, రవీందర్,రేణుకరాథోడ్, స్వరూప,నవీన, వెంకటేశ్వర రావు, రవీందర్, విజయ్, వీరమల్ల బాబయ్య సూర్య ప్రకాష్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు రవీందర్ పాల్గొన్నారు.

23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-జనగామ

ఈనెల 23వ తేదీన హన్మకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి అని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీకార్యదర్శి సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో పిట్టల కుమార్ అధ్యక్షత ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఈ నెల 23న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 1970 నుండి 2025 వరకు విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐలో పని చేసిన నాయకులు కార్యకర్తల ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఈనెల 23 షాహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ నగరంలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1970 నుండి 2025 వరకు విద్యార్థిరంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించి విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కషి చేయడంతో పాటు విద్యార్థులలో విద్యారంగ సమస్యలతో పాటుదేశభక్తియుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎస్ఎఫ్ఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దేశంలో అసమానతలు లేని సోషలిస్ట్ సమాజం కోసం పోరాటం చేస్తుంది అన్నారు. రాబోయే కాలంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలిపించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి లు గానుగుపాటి గంగాధర్, దొగ్గేల తిరుపతి, నాయకులు మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, సుంచు విజేందర్, ఎండబట్ల భాస్కర్, మైపాల్ రెడ్డి, పార్నంది వెంకటస్వామి, గుండా శ్రీనివాస్, మాలోత్ సాగర్, శంకర్, మిట్యానాయక్, కనకాచారి,సందీప్, సుమ, మురళి, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

అంతరాయాన్ని నివారించేందుకు బ్రేకర్ ఏర్పాటు

- విద్యుత్ శాఖ డీఈ రాంబాబు



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ అంతరాయాన్ని నివారించేందుకు సబ్బు స్టేషన్ల లో నూతనంగా బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ విద్యుత్‌శాఖ డిఈ రాంబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని బమ్మెరసబ్ స్టేషన్‌లో నూతనంగా బ్రేకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌ఉన్న గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో గ్రామాలకు, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ బావులకు, గ్రామాలకు విద్యుత్ సరఫరా కు ఎలాంటి సంబంధం లేకుండా చర్యలు చేపట్టామని, వేరువేరుగా ఫీడర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. సబ్ స్టేషన్లలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్రేకర్లతో వ్యవసాయానికి, గ్రామాలకు విద్యుత్ సరఫరా లో ఇలాంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. బ్రేకర్ల ఏర్పాటుతో విద్యుత్తు అంతరాయాన్ని 100% నివారించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. మెరుగైన విద్యుత్ అందించేందుకే నిరంతరం శ్రమిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏఈ బోయినిసత్తయ్య,సబ్ ఇంజనీర్ రామకృష్ణ, లైన్ ఇన్స్పెక్టర్ పూజారి రమేష్ గౌడ్, లైన్మెన్ సోమనాదం, సబ్ స్టేషన్ ఆపరేటర్ నాగరాజు, కాంట్రాక్టర్‌సిద్దుతో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కునూరు గ్రామంలోని జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో పీఎం శ్రీ నిధులతో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ అధ్యక్షత వహించగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల వార్షికోత్సవాన్ని దాతలు,గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్వహించగా ఈ సంవత్సరంపిఎంశ్రీ నిధులతో నిర్వహించుకోవడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాల అభివద్ధిలో భాగస్వాములు అవుతామని, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివద్ధికి కషి చేస్తున్న ఉపాధ్యాయులను ముచ్చ భాస్కర్ రెడ్డి మెమెంటోలతో సన్మానించారు.

పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంగళవారం హనుమకొండలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పద్మశాలి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం కమ్యూనిటీ ఆ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అడుగగా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 25 లక్షలు మంజూరు చేశారు. మొదటి దశగా 15 లక్షలు ,రెండవ దశగా 10 లక్షలు, మండల మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి నిర్మాణం కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. పద్మశాలి నిర్మాణ కమిటీ సభ్యులందరూ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నిర్లక్ష్యమే రైతులకు శాపం : కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యమే పాలకుర్తి నియోజకవర్గ రైతాంగానికి శాపంగా మారిందని నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలం బోయిని గూడెం వద్ద దేవాదుల 4 ఎల్ కెనాల్ ను పరిశీలించి నీటి సమస్యపై పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ మండలాల రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని ఈరవెన్ను గ్రామ శివారులో గల దేవాదుల కాలువలో నీటిని పరిశీలించి పూలు చల్లారు. సాగునీటితో సస్యశ్యామలంగా ఉన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బోయిన గూడెం వద్ద కాలువలకు గేట్లు ఏర్పాటు చేయలేదని తెలిపారు. గేట్లు ఏర్పాటు చేసి ఉంటే రైతాంగానికి సాగునీటి సమస్య తలెత్తేది కాదని వివరించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలనే దఢ సంకల్పంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కత నిశ్చయం తో ఉన్నారని తెలిపారు. రైతాంగానికి సాగునీరు అందించి పంటలను కాపాడాలని అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు.

రైతులు సాగుచేసిన పంటలను కాపాడడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. రైతులు అధైర్య పడరాదని సూచిం చారు. పాలకుర్తి నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని పలుమార్లు మంత్రులను కలిసి కోరామని తెలిపారు. పదేళ్ల మాజీ మంత్రి దయాకర్ రావు పాలన మాకు భారంగా మారిందని అన్నారు. కాలువలను పట్టించుకునే పాపాన పోలేదని, మా స్వంత ఖర్చుతో కాలువలకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి, పూడికను తీయించి మరమ్మతులు చేశామని తెలిపారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, అధికారులతో మాట్లాడానని, నా వల్లే సాగునీటిని విడుదల చేశారని మాజీ మంత్రి దిగజారుడు ప్రచారాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బోయినిగూడెం నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు కాలువను మరమ్మతులు చేయించి రైతులకు బాసటగా నిలిచామని తెలిపారు. పదేళ్లుగా రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు రైతుల పట్ల మొసలి కన్నీరుకార్చడందయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన రైతులను విస్మరించింది తప్పుఆదుకునేందుకు ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బిఆర్ఎస్ పాలన కొనసాగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో సాగునీటి సమస్య లేకుండా చేసి ఉంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు వచ్చేవారు కారని తెలిపారు. చేసినతప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు, రైతులను క్షమాపణలు కోరేందుకు మొసలి కన్నీళ్లు కారుస్తూ రైతుల వద్దకు ప్రదక్షణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, గద్దం యాక సోమయ్య, వెంగళరావు, లావుడియా భాస్కర్, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, కసిరబోయిన కష్ణమూర్తి, గోనె మహేందర్ రెడ్డి, మాదాసు హరీష్‌గౌడ్, ఏనుగు అంజిరెడ్డి, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, పశులాది వెంకటేష్, పసులాది యాకయ్య, కోడూరు మురళీధర్‌రెడ్డి, చిలువేరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పంట పొలాలు

ఇంకిపోయిన చెరువు కుంటలు. .. ఆందోళనలో రైతులు

ఎండిన పంటలను పరిశీలిస్తున్న సీపీఐ(ఎం) బృందాలు

చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో పంట పొలాలు ఎండుతున్నాయి. కుంటలు, చెరువులన్ని ఇంకిపోయాయి. గోదావరి దేవాదుల ఎత్తు పోతల పథకం ద్వారా ఒక్క చుక్క నీరందడం లేదు. ముదిరిన ఎండలతో భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతున్నాయి. దీంతో బోరుబావుల్లో నీళ్లఅందడం లేదు. నీళ్లందకా పంట పొలాలు ఎండిపోతున్నాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన 8రిజర్వాయర్ల ద్వారా చెరువుకుంటలను నింపేందుకు గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు ఇప్పటికే రావాల్సి ఉంది. కానీ పాలకులు అధికారుల నిర్లక్ష్యంతోఅవి అందకపోవడంతో రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని చెప్పవచ్చు. పరిస్థితిని గమనించి జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) బృందాలు పర్యటించి ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్నారు. అధికారుల పాలకుల నిర్లక్ష్యం వల్లనే గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ల అందడం లేదని, వెంటనే చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని అన్నిమండలాలలో సిపిఎం బందాలు పర్యటిస్తూ రైతుల బాధలు తెలుసుకుంటూ ఆందోళనలు చేసి అయినా గోదావరి నీటిని తీసుకువచ్చి తమ పంటలు తడిపేందుకు తమకు అండగా ఉంటామని రైతులకు భరోసానిస్తున్నారు. జిల్లాలోని బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన నరుండ్ల సిద్దులు రెండు ఎకరాలు వరినాటువేయగా నీళ్లందకా ఎకరం పంట పొలం పూర్తిగా ఎండిపోయింది. కాసిజిత్‌రెడ్డి వినోదరెడ్డి, అనే మహిళా రైతు తమ మూడు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకొని వరి పొలం వేసింది. తమకున్న మూడుబోర్లతో పాటు కవులుకు తీసుకున్న పొలంలో ఉన్న రెండు బోర్లు మోటార్లలో 3 బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో నీళ్లలేక పంట పొలాలు ఎండపోతున్నాయి. ఎకరానికి 30 వేలకు పైగా పెట్టుబడి అయిందని 6 ఎకరాలకు 1.80లక్షల పెట్టుబడి పెట్టగా ఎండిన వరి పొలాన్ని చూసి మహిళా రైతు బోరున విలపిస్తుంది. గత సంవత్సరం 2024 జనవరి నెలలో 6.91 మీటర్ల కు భూగర్భ జలాలు పడిపోగా ఈ సంవత్సరం 2025 జనవరి నెలలో 7.15 మీటర్ల లోతుకు పడిపోయాయి. జిల్లాలోని 12 మండలాలలో 769 చెరువులు కుంటలు, వీటికి కింద 49643 ఎకరాల ఆయకట్టు సాగుఉంది. అలాగే వీటికి తోడుగా 8 రిజర్వాయర్లు ఉన్నాయి. ప్రధానంగా జిల్లాలో గండిరామారం, బొమ్మకూర్, చిట్ట కోడూర్, నవాబుపేట, ఆర్ఎస్‌ఘన్పూర్, అశ్వరావుపల్లి, కన్నెబోయిన గూడెం, వెల్దండ రిజర్వాయర్ల ద్వారా సాగు తాగునీరు అందుతుంది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలోనే రిజర్వాయర్లలో ఉండవలసిన సరాసరి కనీస నీటి మట్టానికి లోతుకి పడిపోయాయి.ఇప్పటికే చదువు కుంటలు పూర్తిగా ఎండిపోవడంతో భూగర్భజలాలు లోతులోకి పడిపోయాయి. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లకు నీరు అందకపోవడంతో రిజర్వాయర్లలోని నీటిమట్టం తగ్గిపోయింది. దీంతో కాలువల్లో నీళ్లు పారక పూర్తిగా ఎండిపోయాయి. గోదావరి నీటి రిజర్వార్లకు రాకపోవడంతో చెరువు కుంటల్లో నీటి చుక్క కనిపించడం లేదు.

ఎండుతున్న పంట పొలాలు ....

యాసంగిలో వేసిన పంట పొలాలకు నీరు అందగా ఎండిపోతున్నాయి. జిల్లాలో 1.99 లక్షల ఎకరాల్లో వరి మొక్క ఇతర పంటలు సాగు చేయగా వాటిలో 1.66 లక్షల ఎకరాలు వరి పంటను వేశారు. రైతు సంఘాల పరిశీలనలో ఇప్పటికీ 30శాతం పంట పొలాలు ఎండిపోయాయని చెప్తున్నారు.

పంటలు పరిశీలిస్తూ రైతులకు భరోసా ఇస్తున్న సీపీఐ(ఎం)

జిల్లాలో నీళ్లు అందక ఎండుతున్న పంటలను సీపీఐ(ఎం)బందాలు పరిశీలిస్తున్నాయి. పోరాటాలు చేసిన గోదావరి నీటితో చెరువు కుంటలు నింపి ఉన్న కాస్త వరి పంటలైన కాపాడుతామని రైతులకు సీపీఐ(ఎం) నాయకులు భరోసానిస్తున్నారు. అందులో భాగంగానే జిల్లాలోని బచ్చన్నపేట, మండలం తమ్మడపల్లి, రఘునాథపల్లి మండలం గ్రామంలో ఎండిపోయిన పలువురు రైతుల పంట పొలాలను సీపీఐ(ఎం) నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి ఎండిన పంటలను పరిశీలించి రైతులకు భరోసాని ఇచ్చారు. అలాగే జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో మరిగడి ఎర్రగుల్లపాడు గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. అలాగే పాలకుర్తి, దేవరుప్పుల, రఘునాథ్‌పల్లి, జాఫర్గడ్, స్టేషన్ఘన్పూర్, లింగా ల ఘన్పూర్ మండలాల్లో సీపీఐ(ఎం) బృందాలు పర్యటించి ఎండిన పంటలను పరిశీలించాయి.

పడిపోతున్న భూగర్భ జలాలు ....

పెరుగుతున్న ఎండలకు రోజురోజు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. భూగర్భ జలాల శాఖ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం ఇప్పటికే 7.86 కిలోమీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. ఎండల తీవ్రత ఇలాగే కొనసాగితే మరింత లోతుకు భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

చెరువు కుంటలు నింపాలి : మోకు కనకారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

జిల్లాలో పంట పొలాలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి విమర్శించారు. ఆదివారం జిల్లాలోని పలు గ్రామాలలో పర్యటించి ఎండిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. పోరాటాలు చేసిన గోదావరి నీళ్ల ద్వారా చెరువుకుంటలను నింపేందుకు కషి చేస్తామని రైతులకు భరోసాని ఇచ్చారు. జిల్లాలో ఉన్న 8 రిజర్వాయర్లకు నీళ్లు వదిలి వీటి ద్వారా చెరువుకుంటలను నింపాలని డిమాండ్ చేశారు.

వారం రోజుల్లో చెరువు కుంటలు నీటితో నింపకపోతే 60 శాతం కు పైగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి వెంటనే చెరువు కుంటలని నింపాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈవో పిట్టల సంయుక్త, ప్రధానోపాధ్యాయులుగా బుద్ధ శుభాంగిని, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించి అలరించారు. ఈసందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు డి.సురేష్ మాట్లాడుతూ పరీక్షల వేళా విద్యార్థులు భయాన్ని వీడి పట్టుదలతో చదువుకోవాలన్నారు. పది లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, కె.సురేష్, రమేష్, భాస్కర్, రవీందర్, ఎల్లా గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ మెన్ల సేవలు ప్రశంసనీయం

- ఏఈ రమేష్ బాబు

నవతెలంగాణ-పెద్దవంగర:



అత్యవసర సమయంలో సైతం విద్యుత్ లైన్ మెన్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏఈ రమేష్ బాబు అన్నారు. వడ్డెకొత్తపల్లిలోని సబ్ స్టేషన్ లో మంగళవారం జాతీయ లైన్ మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రత పై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో లైన్‌మెన్‌లు అందించే సేవలు అమోఘమన్నారు. విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌లు పునాదివంటివారన్నారు. జాతీయ లైన్ మెన్‌ల దినోత్సవం రోజున వారిని సముచితంగా గౌరవించడం మంచి సంప్రదాయమన్నారు. ఈమేరకు విద్యుత్‌శాఖలో ఉత్తమ సేవలందించిన లైన్‌మెన్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం లైన్‌మెన్ లకు టూల్ కిట్ లు అందజేశారు. ఈకార్యక్రమంలో సబ్ ఇంజనీర్ నిహాల్, లైన్ ఇన్స్‌పెక్టర్ మనోహర్, ఎఎల్ఎంలు రవి కుమార్, వీరన్న, పవన్ కళ్యాణ్, సిబ్బంది హరీష్, లింగముల్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు కృషి చేయాలి



- ఎంపీ బలరాంనాయక్‌కు వినతి

నవతెలంగాణ-గార్ల:

గార్ల రైల్వే స్టేషన్‌లో మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్‌రైలు ను యధావిధిగా నిలుపుదల చేసేందుకు కృషి చేయాలని రైల్వే ప్రయాణికుల మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మెరుగు రమేష్ కూతురు వివాహ కార్యక్రమానికి హాజరైన ఎంపీ బలరాం నాయక్‌కు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రయాణికుల కమిటీ సభ్యులు కలిసి రాత్రి సమయాల్లో సికింద్రాబాద్, వరంగల్, కొత్తగూడెం, భద్రాచలం, కాజీపేట తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు మెరుగైన వైద్యం కోసం వెళ్లడానికి, వివిధ ఉద్యోగాలు చేసే నిరుద్యోగులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత రెండు సంవత్సరాలు మణుగూరు ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేశారని, గడువు ముగిసిన తరువాత రైలు నిలుపుదల చేయకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా యధావిధిగా కొనసాగించేందుకు రైల్వే అధికారులు, రైల్వే శాఖ మంత్రుల ద్వారా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమిటీ సభ్యులు ధనియాకుల రామారావు, కందుకూరి శ్రీనివాస్, ఆర్.వెంకట్రామయ్య, కె.ఈశ్వర్ లింగం,ఎస్.వెంకటరెడ్డి, జి.సక్రు, జి.శ్రీను, బానోతు హతీరాం, బి.రవి, పృథ్వీ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి నుంచి(మార్చి 5న) ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి 9317 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సూపరింటెండెంట్స్ 20మంది, డిపార్టుమెంట్ అధికారులు 20 మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్‌లను పరిశీలించారు. క్లాస్ రూమ్‌లు పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు. పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీరబ్రహ్మచారి, మహబూబాబాద్ ఆర్‌డీవో కె.కృష్ణవేణి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.



బేస్‌బాల్ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ బాలబాలికల పోటీల్లో రాష్ట్రస్థాయిలో రన్నర్స్‌గా నిలిచిన బాలుర జట్టును మంగళవారం ఐడీవోసీ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మాచారిలు అభినందించారు. ఈసందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో సీనియర్ బేస్‌బాల్ పోటీల్లో కూడా మూడో స్థానం సాధించారని, ఇప్పుడు సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. అన్నారు. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ పిక్చర్‌గా అవార్డు అందుకున్న కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి పరమేష్ ను, జిల్లా బేస్‌బాల్ క్రీడాకారులను పథకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్న మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీని ఈసందర్భంగా కలెక్టర్, ఎస్పీలు అభినందించారు. ఇంకా మరెన్నో పథకాలు సాధించేలా నిత్య సాధన చేయాలని కలెక్టర్, ఎస్పీలు సూచించారు. క్రీడాకారులను, జిల్లా అసోసియేషన్‌ను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, డీవైఎస్ఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కృషి



- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది తో (దర్బార్) సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతిఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం, యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు. వేసవి తాపానికి సిబ్బంది గురవకుండా బారక్స్ లో ఎయిర్ కూలర్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు పేరు తీసుకొని రావాలన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్. డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఆర్‌ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎంసీ గుండాలపైన కఠిన చర్యలు తీసుకోవాలి

- పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు తన పదవికి రాజీనామా చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బసు

నవతెలంగాణ-మహబూబాబాద్

యూనివర్సిటీ విద్యార్థులపై దాడికి పాల్పడిన టీఎంసీ గుండాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బస్సు డిమాండ్ చేశారు ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ విద్యా శాఖామంత్రి బ్రత్య బసు, అతని అనుచరులు విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు మాలిన చర్య అని వారన్నారు. టీఎంసీ యూనివర్సిటీ టీచర్స్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజర య్యేందుకు వచ్చిన విద్యా శాఖామంత్రి కి విద్యార్థులు శాంతి యుతంగా నిరసన తెలియచేసి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించినప్పుడు వారిని హింసించారన్నారు. పశ్చిమ బెంగాల్ లో 2017 నుండి ఎన్నికలు జరగడం లేదు, చివరి ఎన్నికలు 2020లో ముగిశాయని, దీంతో విద్యార్థులు ఎన్నికలు నిర్వహించాలని కోరితే ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడమా ? విద్యార్థులపై నేరుగా వాహనాన్ని ఎక్కించి తొక్కుకుంటూ విద్యార్థులను చంపివేసే ప్రయత్నమే అక్కడ జరిగిందన్నారు. విద్యాశాఖా మంత్రి తప్పుడు కేసులు విద్యార్థులపై పెడితే అసలు సహించబోమన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని, దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే పశ్చిమ బెంగాల్ విద్యా శాఖా మంత్రి తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. విద్యార్థులపై ఇలాంటి దాడులు నిర్వహిస్తే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు విద్యార్థులు కదం తొక్కుతారని తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ చందు, దేవేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం ఉప్పరపల్లి, అర్పణ పెల్లి గ్రామాల మధ్యలో ఉండబడిన వట్టివాగులో నీరు లేక ఎండిపోవడం మూలంగా వాగుకు ఇరువైపులా రైతులు పంటలు వేసుకోవడం జరిగింది. కాని నీరు లేక వాగు ఎండిపోవడం రైతుల పంటలు ఎండిపోవడం జరుగుతుంది. వీటిని బీఆర్ఎస్ పార్టీ, ఎంసీపీఐయూ పార్టీల ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం, ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వట్టివాగులోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతుల పంటలు ఎండిపోవుచున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడంలో భాగంగానే పంటల పరిశీలన కార్యక్రమం పెట్టడం జరిగిందని వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గనుక రైతుల పంటలకు జలాలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించినట్లయితే రైతుల పక్షాన ఉద్యమాలు చేపడుతామని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య, బీఆర్ఎస్ నాయకులు సంకు శ్రీనివాస్‌రెడ్డి, అంకిరెడ్డి యాకయ్య, గంట చిన్న వీరయ్య, ఎంసీపీఐయూ నాయకులు బొల్లోజు రామ్మోహనచారి, సంబంధిత రైతులు కంచభద్రయ్య, బట్టు వీరస్వామి, బుర్రి ఐలయ్య, బట్టు వెంకన్న, కంచ వీరయ్య, కంచ సుమలత, కెంచ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



యూవీన్ పోర్టల్ పై శిక్షణ


నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కురవి రోడ్డు లో గల ఐ ఎంఏ హాల్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూవీన్ యాప్ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రతి గర్భధారణ ఫలితం, నవజాత శిశువుల నమోదు, జనన మోతాదు, టీకా డెలివరీ పాయింట్ వద్ద పిల్లలకు తదుపరి టీకాలు వేయడం, ప్రభుత్వ ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాలు రెండింటిలోనూ యూవీఎన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని డెలివరీ పాయింట్లలో యూవీన్ పోర్టల్‌ను బలోపేతం చేయడానికి జిల్లాలో అందుబాటులో వున్న 22 ప్రైవేట్ ఆసుపత్రులు డెలివరీలను నిర్వహిస్తున్నారు. కాబట్టి అందరూ గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువుల టీకాల డెలివరీ వివరాలను యూవీన్ పోర్టల్‌లో నవీకరించాలన్నారు. దీనికోసం అన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు జీజీహెచ్‌లు, 22 ప్రైవేట్ హాస్పిటల్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇస్తున్నామని, తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రోగ్రామ్ ఆఫీసర్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి గొప్ప ప్రసాద్, కేవీ రాజు, ఆరోగ్య విద్యా బోధకులు, ఒడ్డబోయిన శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్, డీడీఎం సామిత్, డీఈవో శ్రీనివాస్, ఉమాకర్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల కాపాడుకుంటామని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. కొడకండ్ల ఎఎంసీ డైరెక్టర్ కుందూరు మదన్‌మోహన్ రెడ్డి తల్లి నిర్మలమ్మ (85) వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందారు. పోచంపల్లిలోని మదన్మోహన్‌రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ.జాను, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, బానోతు సోమన్న, సోషల్ మీడియా రాంచరణ్ తదితరులు ఉన్నారు.




ఘనంగా గునిగంటి కమలాకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన పరీక్ష ప్యాడ్ లు పెన్నులను అందించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఉత్తీర్ణతతో సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా చిన్నగూడూరు, జయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లను ను స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా త్వరలోనే అందించనున్నట్లు కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ప్రత్యేకంగా అన్ని గ్రామాల్లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో తన పుట్టిన రోజు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, తన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, ఆయిల్ ఫామ్ అడ్వయిజర్ కమిటీ సభ్యులు వల్లూరి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బిక్కు నాయక్, మార్కెట్ డైరెక్టర్ ఆవుల భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శిలు సుధాగాని నాగేష్, పట్ల కిరణ్, వాసం సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు శాగంటి సందీప్, చిన్నగూడూరు యువజన అధ్యక్షుడు దాసరి రాజు ముదిరాజ్, యూత్ నియోజకవర్గ కార్యదర్శి బప్పటి రణధీర్, ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, గ్రామ అధ్యక్షులు యాకన్న, బత్తెం రమేష్, గండ్ల భద్రయ్య, మురళి, వెంకటియ్య, మేఘ్యు, మాజీ కో-ఆప్షన్ మీర్జా మోసిన్ బెగ్, సీనియర్ నాయకులు దొంగరి నరసయ్య, నీలం శంకరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల రామచంద్, మెతుకు రాజేశ్వర్‌రెడ్డి, దాసరి శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, రఫీ, శ్రవణ్, గంగరబోయిన శ్రీను, ఇరబోయిన సుధాకర్, యాకూబ్, మాజీ సర్పంచ్ రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య కారణాలతో వృద్ధుడి మృతి

నవతెలంగాణ-మరిపెడ

అనారోగ్య కారణాలతో వృద్ధుడు రోడ్డుపై కుప్పకూలి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి సాయిలు(80) పని నిమిత్తం బంగ్లాకు వచ్చాడు. ఈక్రమంలోనే మరిపెడలోని సుబ్లేడు ఆటో స్టాండ్ వద్ద ఓ షాపు వద్ద అనారోగ్య కారణాలతో పడిపోయాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వారు హుటాహుటినా ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.పరశురాములు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు, మహాత్మ జ్యోతిరావు పూలే కొత్తగూడ పాఠశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో 234 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 214 మంది విద్యార్థులు మొత్తం 448 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు, కావలసిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు, మంగళవారం పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు నెంబర్ ఇన్ ప్రక్రియ కొనసాగించారు జూనియర్ కళాశాలలో జరిగే పరీక్ష కేంద్రం వద్ద 163 సెక్షన్ అమలులో ఉండనున్నట్లు పేర్కొన్నారు పరీక్ష నిర్వహణ అంతా సీసీ కెమెరాల ఇంటర్ బోర్డు పరిశీలనలో ఉంటుందన్నారు. ఇంటర్ పరీక్షకు హాజరైన విద్యార్థులు తప్పనిసరిగా సమయపాలన పాటించి హాజరుకావాలని సూచించారు పదిమంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోడిపార్టుమెంటల్ ఆఫీసర్ కె.సత్యనారాయణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతలంగాణ-తొర్రూర్‌రూరల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నిమ్మల లలిత ఇటీవల స్వర్గస్తులవగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ ఆదుకుంటామని తెలిపారు. అనంతరం హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పులిగుజ్జ సోమ నరసయ్య ఇటీవల చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కత్తి జంపన్న కుటుంబానికి ఎంపీ పరామర్శ..

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రానికి చెందిన కత్తి జంపన్న ఇటీవల మరణించగా మంగళవారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. గత వారం రోజుల క్రితం గార్ల మండలం సీతంపేట గార్ల చెరువు అలుగుల వద్ద ప్రమాధవశాత్తు జారిపడి మరణించిన కత్తి జంపన్న కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జులకంటి సీతారామ్ రెడ్డి, బస్వ వెంకన్న, వినయ్ గౌడ్, కత్తి సారయ్య, కత్తి రమేష్, వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-మరిపెడ

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తొర్రుర్ ఆర్డీవో గణేష్ సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను చిన్నగూడూరు తహసీల్దార్ మహబూబ్‌అలీతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత మరిపెడ జూనియర్ కళాశాల, టీఎస్ మోడల్ స్కూల్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం మెస్ సంబంధించి వంటశాల, మెనూను పరిశీలించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీపై అవగాహన

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలలో మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీపై అవగాహన కల్పించారు. బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి హాజరై, మాట్లాడారు. విద్యకు దూరమైన, బాల కార్మికులుగా ఉన్న, బాల్యవివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఎవరైనా ఉంటే 1098 /112 నంబర్‌కు సంప్రదించగలరని కోరారు. ఇది 24 గంటలు జిల్లా కేంద్రంలో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కళావతి. ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ములుగు



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపూర్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పని చేసిన సందర్భంగా తరగతి గదిలో బోధించే క్రమంలో వారికి ఎదురైన అనుభవాలను పంచుకొన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దేవరాజ్, ఎంఈఓ గా అజ్మీర రామకృష్ణ, డీఈవోగా ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయులుగా డింగరి ఫణికిషోర్, శ్రీజ, సిరి హర్షిని, వినయ్, రామ్‌చరణ్, ప్రణయ్, శ్రీనివాస్, రిషిక్ బిందు, నవ్య, కీర్తన వ్యవహరించారు.

అధైర్య పడొద్దు...అండగా బీఆర్ఎస్

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మండలంలోని తాడిచెర్ల, అడ్వాలపల్లి, పెద్దతూండ్ల గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదగిరిరావు, బాలాజీనాయక్, శంకర్‌నాయక్, నార రమేష్, అడ్వాల రాజు, బానోత్ సమ్మయ్య రాజేందర్, అజ్మీర రాజునాయక్, మందపల్లి శ్రీధర్, రమేష్, నాంపల్లి సురేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సేవలు మరువలేనివి

ఘనంగా లైన్‌మెన్ దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే విద్యుత్ కార్మిక కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డివిజనల్ ఇంజనీర్ పాపిరెడ్డి, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ వెంకటేశం, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ డి నాగరాజు అన్నారు. మంగళవారం భూపాలపల్లి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా డివిజనల్ స్థాయిలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ ఇంజనీర్ పాపిరెడ్డి, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) వెంకటేశం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి. నాగరాజు హాజరై మాట్లాడారు. అన్మాడ్ ఆర్టిజన్ జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎంఎల్ఐఎస్, ఎల్ఐ, ఎఫ్ఎం లు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

ఇంటింటా మహిళా దినోత్సవం

ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్

నవతెలంగాణ-మహదేవపూర్

మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఇంటింటా జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో ప్రతి మహిళను గౌరవంగా సన్మానించాలని ప్రజా సంఘాల నాయకుడు పీకే కిరణ్ సూచించారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మహిళలు పొద్దున లేచింది మొదలు సాయంత్రం నిద్రపోయే వరకు కుటుంబపరమైన అన్ని పనులు చేస్తూ కుటుంబ సభ్యుల అన్ని అవసరాలను తీరుస్తూ ఆనందం పొందే మహిళలను ఘనంగా సన్మానించుకోవాలని సూచించారు.

దేవాలయ అభివృద్ధికి నగదు వితరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి కోసం మంగళవారం హనుమకొండలో నివసిస్తున్న బండి హేమంత్‌గౌడ్ తన తండ్రికీర్తిశేషులు బండి సాయిల్‌గౌడ్ (విలేఖరి) జ్ఞాపకార్థం రూ.5016 ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్‌గౌడ్, బండారు శంకర్, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, బటిక స్వామి, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మాదాసు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమావేశాలు జయప్రదం చేయాలి

డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య

భూపాలపల్లి కొమురయ్య భవన్‌లో కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్



ఈ నెల మార్చి 10నుంచి మూడ్రోజుల పాటు వేములవాడలో నిర్వ హించనున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాసవెల్లి భద్రయ్య కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల జోసెఫ్‌లతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో ఎంపీఎస్‌వోకు మంగళవారం ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్లా మల్లయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉన్న కుట్టుమిషన్లను అర్హులైన మహిళలకు వెంటనే అందించాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయకుండా రైతు వేదికలో ఉంచిన 60కుట్టుమిషన్లు తుప్పు పట్టి పాడవుతున్నాయని, వెంటనే సంబంధిత అధికారులు మహిళా దినోత్సవం రోజు అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కొంతమంది రేషన్ డీలర్లు లబ్దిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొంటూ సొమ్ము చేసుకుంటున్నారని సిపిఐ ఎంఎల్ లిబిరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రేషన్ షాపుల్లో బియ్యాన్ని డీలర్లే కొనుగోలు చేసి అక్రమ వ్యాపారులు చేస్తూ అధిక రేట్లకు అమ్ముతున్నారని, వెంటనే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీఎస్‌వోకు వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలో ఉన్న రైస్ మిల్లర్లపై తనిఖీలు నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

తాడిచెర్ల జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం

హాజరు కానున్న 270 మంది విద్యార్థులు

కళాశాల ప్రిన్స్ పాల్ విజయదేవి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేడు బుధవారం నుంచి ప్రారంభమై ఈ నెల 25వ తేదీతో ముగియనున్నాయి. మండల కేంద్రంలో ఈ ఏడాది నుంచి తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి, కావాల్సిన ఏర్పాట్లను చేసినట్లుగా కళాశాల ప్రిన్స్‌పాల్ విజయదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు మండలంలోని దుబ్బపేట గ్రామంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాల నుంచి ఫస్ట్ ఇయర్ 27, సెకండ్ ఇయర్ 15, మొత్తం 42. ఎడ్లపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ ఫస్ట్ ఇయర్ 48, సెకండ్ ఇయర్ 65, మొత్తం 113. తాడిచెర్లలోని జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 50, సెకండ్ ఇయర్ 65, మొత్తం 115. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 125, సెకండ్ ఇయర్లో 145, మొత్తం 270 మంది పరీక్షకు హాజరు కానున్నారు. ఇందులో బాలికలు 150, బాలురు 120 మంది ఉన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసి, కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. విద్యార్థులు నిబంధనల ప్రకారం హాజరు కావాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని, అరగంట ముందే పరీక్ష కేంద్రానికి హాజరు కావడం ఉత్తమమన్నారు.



మహదేవపూర్ : మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రథమ సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. పరీక్షకు ప్రథమ సంవత్సర విద్యార్థులు జనరల్ 120, ఒకేషనల్ 39 విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారు. రేపు ద్వితీయ సంవత్సర విద్యార్థులు జనరల్ 112, ఒకేషనల్ 34 ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి వార్షిక పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ చంద్రపలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజబాబు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

నవతెలంగాణ-ములుగు



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్‌కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం చేసిండ్రు

మానేరు నీళ్లను ఆపాలని ఏనాడు ఆలోచన చేయలే

ఓట్ల కోసం కాకుండా ప్రజల కోసం పని చేసినం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. అడవి సోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను మంగళవారం పుట్ట మధు సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని, సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్భజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని విమర్శించారు. ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని, ఆగిపోయిన అభివద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాద మృతులను పరిశీలించిన పుట్ట మధు

మహాముత్తారం మండలంలోని మినాజీపేట గ్రామానికి చెందిన కొమ్మిడి నరసింహరెడ్డి, పింగళి రవీందర్‌రెడ్డిలు సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. మతదేహాలను పోస్టుమార్టం కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలోని తరలించారు. మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వంద పడకల ఆసుపత్రికి వెళ్లి భౌతికదేహాలను పరిశీలించి, ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం అధైర్యపడొద్దని మృతుల, కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

ఇష్టంగా చదివి కలలు సాకారం చేసుకోండి

ఎంఈఓ జీవీవీ సత్యనారాయణ

నవతెలంగాణ-వెంకటాపురం



కష్టంగా కాకుండా విద్యార్థులు ఇష్టంగా చదివి భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకుని మీపై మీ తల్లిదండ్రులు పెట్టుకున్న కళలను సహకారం చేసుకోవాలని పదో తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి జీవీ వి సత్యనారాయణ సూచించారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో నిర్వహించనున్న పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు తొలిమెట్టు లాంటిదని. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు.

1988-89 విద్యార్థుల ప్రోత్సాహకాలు

స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1988-89 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదో తరగతి పూర్వ విద్యార్థులు గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలను అందజేశారు. హైదరాబాద్ సిటీ కాలేజీలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ దుర్గం చిన్నికృష్ణ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో ఉన్న విద్యార్థులకు రూ.10వేలు, ద్వితీయ, తతీయ జిపిఎస్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికిరూ.5000 చొప్పున మొత్తం రూ.20,000 పోలోజు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. మహిళల్లో ఉత్తమ జిపిఎస్ సాధించిన విద్యార్థినికి గణపతి రాజు శ్రీదేవి తన తల్లి జానకమ్మ జ్ఞాపకార్థం రూ.5,000 అమ్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు కృష్ణబాబు తెలుగు మీడియంలో అత్యుత్తమ జిపిఎస్ సాధించి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5,000 అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ బాబు మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి అత్యధిక మార్కులు సాధించిన మండల టాపరుగా నిలిచిన విద్యార్థినికి అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.10, 000 అందజేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ తత్వాన్ని నింపేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు గత మూడేళ్లుగా ప్రోత్సాహకాలను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పీర్ల కృష్ణబాబు, గణపతిరాజు శ్రీదేవి, పోలోజు రాజేంద్రప్రసాద్ లను సన్మానించారు.

తెలంగాణ యువజన పర్తియాత్ర

నవతెలంగాణ టేకుమట్ల

శ్రీరామ నవమి రోజున శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5,6,7, తేదీలలో పవిత్ర 'పుట్టపర్తి యాత్ర చేస్తున్నామని సత్యసాయి సేవా సంస్థల భూపాలపల్లి జిల్లా యువజన సమన్వయకర్త రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను టేకుమట్ల హనుమాన్ ఆలయంలో ఆవిష్కరించారు. పర్తీయాత్రలో పాల్గొనాలనుకునే యువతీ యువకులు 8688228194, 9948863967 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, సమితి యూత్ కో ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి, రాజేశ్వరరావు, ప్రశాంత్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్ ప్రాంతంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముందుగా హనుమాన్ గుడి వద్ద ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరుసవడ్ల వెంకన్న మాట్లాడుతూ 25ఏళ్లుగా జాతీయ రహదారి మూసుకుపోయి ప్రయాణికులు వాహనదారులు అనేక అవస్థలు వద్ద విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి సీతక్క చొరవతోనేఇది సాధ్యమైందని తెలిపారు. మంత్రి సీతక్కకు, పోలీస్ శాఖకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ ట్రాన్స్కోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింగరావు మండల ప్రధాన కార్యదర్శి వావిలాల్ ఎల్లయ్య, నాయకులు మడుగురి ప్రసాద్, అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కన్నాయిగూడెం మండలాధ్యక్షుడు అప్సరపాషాతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమలతోనే ఆర్థిక ఎదుగుదల

ప్రోగ్రాం డెవలప్మెంట్ అధికారి విజయకుమార్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



ఏర్పాటు చేసుకున్న పరిశ్రమలను కొనసాగిస్తేనే మహిళల్లో ఆర్థిక ఎదుగుదల ఉంటుందని మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ట్రైనర్ కన్సల్టెంట్ విజయ్ కుమార్ అన్నారు. ఐటీడీఏ పరిధిలోని కుటీర పరిశ్రమల నిర్వాహకులకు ఐదురోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని వైటీసీలో నిర్వహించారు. సెంట్రల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ ద్వారా మహిళా సంఘాల నిర్వాహకులకు ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ట్రైకారం 60శాతం సబ్సిడీ, 30శాతం బ్యాంకు వాటా, 10శాతం పరిశ్రమ నిర్వాహకుల ద్వారా నెలకొల్పిన న్యూట్రిబాస్కెట్ ఎందుకు నడపడం లేదని, దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందని, లక్షలాది రూపాయల మిషనరీ తుప్పుపట్టిపోయే పరిస్థితి నెలకొందన్నారు. బాధ్యతలేకుండా పనిచేయడం వల్లనే పరిశ్రమ ముందుకు పోవడం లేదని, ఉత్పత్తి జరగడంలేదన్నారు. న్యాప్కిన్, పంపుదినుసులు, ఇతర తయారీ చేసే వారు సాంకేతిక విజ్ఞానం పెంచుకోవాలన్నారు. భద్రాచలం ఐటీడీఏలో న్యాప్కిన్స్‌తోపాటు ఇతర ఉత్పత్తులను కూడా తయారు చేస్తున్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ ఉన్న పరిశ్రమలను మూసివేయడం బాధాకరం అన్నారు. పరిశ్రమలు నడిస్తేనే గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధి చెందుతారన్నారు. పరిశ్రమలను సజావుగా నడిచేలా చూడాలన్నారు. శివాపురం సబ్బు పరిశ్రమ చాలా బాగా కొనసాగుతుందని నిర్వాహకులు సౌజన్య, రమను అభినందించారు. కార్యక్రమంలో ట్రైనర్ ఉదయ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐహెచ్‌ఆర్సీ జిల్లా అధ్యక్షునిగా వెంకన్న

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎలాంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్‌గౌస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న తెలిపారు.

భూమి నీటి సంరక్షణ యజమాన్యంపై శిక్షణ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం భూమి నీటి సంరక్షణ యజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, పాలంతరి సహాయ వ్యవసాయ సంచాలకులు కేసునేత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. నేల, నీటి వినియోగం భూసంరక్షణ పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం ఆయిల్ ఫామ్ తోటల సంరక్షణ ప్రాంతాల్లో నేల, నీటి సంరక్షణ పద్ధతులు వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులు నీటి కుంటలు మల్చింగ్ విధానం కలిగే ప్రయోజనాలు ఇంకుడు గుంతలపై శిక్షణ ఇచ్చారు. నీరు భూమి పరిశోధనా సంస్థ వాలంటరీ హిమాయత్ సాగర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు, రమేష్, వ్యవసాయ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డి విజయం పట్ల సంబరాలు

నవతెలంగాణ-గణపురం



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన శ్రీపాల్‌రెడ్డి విజయం పట్ల మంగళవారం పిఆర్‌టియు మండల అధ్యక్షుడు బిల్లా రఘు నాథరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన కలిగి నిత్యం అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి శ్రీపాల్‌రెడ్డి అని కొనియాడారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలు తీర్చాలని అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దూలం కుమారస్వామి. సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుమ్మరి శ్రీనివాస్‌రెడ్డి, యుగంధర్, బాపు రాజేందర్, స్రవంతి, బాబురావు, చందు, శ్రావణ్, చంద్రమౌళి, జలంధర్, తిరుపతి, జ్యోతి, భాగ్యలక్ష్మి పద్మ, రేఖ కుమారస్వామి, రాంబాబు, ముస్తఫా, జ్యోష్ణ, అఫ్రోజ్, చంద్రకళ, సుధాకర్‌రెడ్డి, సాంబయ్య భాస్కర్, విజయలక్ష్మి, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయ బృందం సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిద ండ్రులకు, విద్యాలయానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య అశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల:



సమా సమాజ స్థాపన కోసం వెట్టి చాకిరి, దోపిడిదారుల దోపిడి నుంచి ప్రజలను కాపాడేందుకు జరిగిన పోరాటంలో అమరులైన గౌని వీరయ్య ఆశయ సాధనకు ఎన్‌డీ శ్రేణులు కృషి చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గౌని వీరయ్య 40 వ వర్ధంతిని మంగళవారం వీరయ్య స్తూపం వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా వీరయ్య చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు గౌని భద్రయ్య, గౌని మల్లేశం, రంగారావు, పాండురంగ, కృష్ణ, శ్రీనివాస్, కిరణ్ తదితరులు ఉన్నారు.



ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని 39 పంచాయతీల్లో గత సంవత్సరం సుమారు తొమ్మిది కోట్ల ఉపాధి పనులు జరగగా సామాజిక తనిఖీ బృందం 15వ సామాజిక తనిఖీ కార్యక్రమం చేపట్టింది. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్ హౌస్ వేదిక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీఆర్‌డీవో మధుసూదన రాజ్ పాల్గొని గ్రామాల వారిగా నివేదికలను పరిశీలించారు. ఉదయం ప్రారంభమైన సామాజిక తనిఖీ బృందంలో ఆయా గ్రామాలలో 13 సభ్యులతో తనిఖీ చేసిన నివేదికలను ఇన్ హౌస్ వేదికలో ప్రవేశపెట్టారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో వీరస్వామి, అంబుడ్స్ మెన్ ఆదాం, విజిలెన్స్ సెల్ రామ్మోహన్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ రమేష్ ఏపీఓవో బన్సీలాల్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు ఎఫ్ఏలు సీవోలు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి విజయంపై పీఆర్‌టీయూ హర్షం

నవతెలంగాణ-గార్ల:



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీ పాల్ రెడ్డి విజయం పట్ల పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన టీఎస్ పీఆర్‌టీయూ అభ్యర్థి సింగిల్ శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించగా మంగళవారం నిర్వహచిన విజయోత్సవ సభలో ఆసంఘం మండల అధ్యక్షులు చింత నిప్పు రమేష్ మాట్లాడారు. ఎమ్మెల్సీగా లేనప్పుడే 30శాతం ఫిట్‌మెంట్‌ను మాజీ సీఎం చేత అసెంబ్లీలో ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్‌రెడ్డి కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేలు, దశల వారీగా సీపీఎస్‌ను రద్దు చేయడం, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని యాజమాన్యాల ఉద్యోగ, ఉపాధ్యాయులకు కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ స్కీంలు అమలు చేసేందుకు, త్వరలో ప్రమోషన్లు ఇప్పించేందుకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కార్యదర్శులు సురేందర్ రెడ్డి, నాగేశ్వర్‌రావు, మహబూబ్ ఆలీ, సభ్యులు రమేష్, పద్మావతి, స్వామి, ఫయాజ్, సంపత్ కుమార్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య పురం ఉన్నత పాఠశాలలో.. స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని అయోధ్య పురం ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వేషధారణ చేసుకుని పాఠాలు చెప్పే కార్యక్రమంలో నేడు నిమగ్నమయ్యారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలు చేతబట్టి తోటి విద్యార్థులకు ఉపాధ్యాయుల వలె పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా నవ్యశ్రీ, ఎంఈవో గా నిశాంత్, డీఈవోగా సిద్ధార్థ, పీడీగా చరణ్ తేజ ఉపాధ్యాయులుగా అనిల్, చరణ్, రవీందర్, ఝాన్సీ, కావ్య, అక్షిత, స్ఫూర్తి, స్పందన, సంజనలు వ్యవహరించారు. ఈకార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాహిదలి, జగదీశ్వర్, రమేష్ పవన్, కళ్యాణి, జ్యోతి, రాణి, రమాదేవి, భిక్షపతి, లక్షపతి, వెంకటయ్యలు పర్యవేక్షించారు. ఎంఈవో రవికుమార్ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు సబ్జెక్టు వారిగా బహుమతులు అందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఎంపీ యూపీఎస్ భూపతిపేట పాఠశాల ఆవరణలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా కె.వైష్ణవి, డీఈవో గా పి.శ్రీనిధి, ఎంఈవోగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా రితిక, హారిక, రమ్యశ్రీ, దేవిశ్రీ, భార్గవి, సింధు, రీతు, అభిలాష్, అభిరామ్, చరణ్, పీఈటీలుగా విష్ణు, చరణ్, ఆఫీస్ సబార్డినేట్‌గా సాత్విక్, వంశీ వారి వారి పాత్రలను అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం గోపీచే బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ చింతనూరి కృష్ణమూర్తి, నీరజ, మమత, వసంత, రమేష్, కీర్తి, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల అరెస్టులు అప్రజాస్వామికం





నవతెలంగాణ-గార్ల:

అంగన్‌వాడీ లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో అదుపులో ఉంచడం ప్రభుత్వం యొక్క నిరంకుశ పరిపాలనకు నిదర్శనమని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన ఆందోళనకు బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న మండల అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌లో అదుపులోకి తీసుకోగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతితో కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు కేసీఆర్ నియంత పాలన, నియంతృత్వ ధోరణిపై పోరాడి, అనేక సందర్భాలలో విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే విధానాన్ని అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం కార్మికులపై నిర్బంధాలను ఆపకుంటే కార్మికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో యూనియన్ జిల్లా నాయకురాలు నీలాదేవి, మండల అధ్యక్షురాలు తాళ్లూరి పద్మ, సుజాత, సరిత తదితరులు ఉన్నారు.

పోలీసుల అదుపులో నాయకులు

డోర్నకల్/గార్ల:

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఆందోళనకు వెళ్లేందుకు సిద్ధమైన అంగన్ వాడీ యూనియన్ నాయకులు కె.సంధ్యా రాణి, వి.పద్మ, ఎం.కళ్యాణి, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశంలను పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం తన విధానాలను మార్చు కోవాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు కృషి చేయాలి

- ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్

నవతెలంగాణ-తొర్రూర్



పేద, నిరుపేదలు సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు గ్రామ కో-ఆర్డినేటర్లు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీలోని లయన్స్ క్లబ్‌లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ మండల కో-ఆర్డినేటర్‌లు, విలేజ్ కో-ఆర్డినేటర్‌లకు వివిధ సేవా కార్యక్రమాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆయన కుమార్తె రీనాలతో కలిసి పాల్గొని మాట్లాడుతూ పేద, నిరుపేద, మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక అక్షరాస్యత, మెడికల్ క్యాంపులు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు, దేశ, విదేశాల్లో ఉన్నత చదువులకు, మెరిట్ స్కాలర్ షిప్‌లు తదితర సేవా కార్యక్రమాలను అందించుటకు గ్రామాల్లో గ్రామ కో-ఆర్డినేటర్ లు శక్తివంచన లేకుండా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం తనకుమార్తె రీనాను ప్రగతి సేవా సమితి వారసురాలిగా ప్రకటించారు. ఈసందర్భంగా రీనా మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి కార్యక్రమాలను ప్రజల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా పట్టణ, మారుమూల ప్రాంతాలవారికి కూడా సేవా కార్యక్రమాలు అందేవిధంగా, ప్రగతి సేవా సమితి అధికారులు, సిబ్బందిని కలుపుకొని కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, మహబూబాబాద్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, తొర్రూర్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, వివిధ మండలాల కో-ఆర్డినేటర్‌లు జినక సువార్త, ఉపేందర్, కొమ్మాలు, బర్పటి రాధ, చెడుపాక నరేష్, శివ, సుష్మిత, వివిధ గ్రామాల కో-ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

- డీఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ దేవేందర్

నవతెలంగాణ-బయ్యారం:

ఈ నెల 5వ తేదీ నుండి(నేటి) జరగబోయే ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డీఎస్ఎఫ్ఐ) మండల కన్వీనర్ దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9,302 మంది ఇంటర్ విద్యార్థులు వుండగా, ప్రథమ సంవత్సరం 4,392 మంది, ద్వితీయ సంవత్సరం 4,910 మంది విద్యార్థులు మొత్తం 20 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ20 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చల్లని తాగునీరుతో పాటు పరీక్ష కేంద్రానికి ఒక డాక్టర్‌ను నియమించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈసమావేశంలో మండల నాయకులు విజయ్, తరుణ్, రాజ్ కుమార్, ప్రమోద్, రాకేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణలో మౌళిక సదుపాయాలు కల్పించాలి: పీడీఎస్‌యూ

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సాగేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, శుభ్రమైన వాష్ రూమ్‌లు అత్యవసంమన్నారు. ఈవేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని బానోతు దేవేందర్ అన్నారు. అంతేగాక, చాలా పరీక్షా కేంద్రాల్లో వాష్‌రూమ్‌లు అందుబాటులో లేకపోవడం, ఉన్నవి శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్యుడిని నియమించాలని, అలాగే, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించేందుకు ప్రథమ చికిత్స సదుపాయం కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రేమ్, సందీప్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో సర్వే రెమ్యునరేషన్ చెల్లింపు జాప్యంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులో సర్వే పూర్తి చేయుటకు గాను ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. సర్వే పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసిందని వివరించారు. కాని అధికారులు నేటికీ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించలేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రెమ్యూనరేషన్ సత్వరమే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి వీసం నరసయ్య, ఊటుకూరి ప్రణయ్‌కుమార్, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు , ఎం.నరసింహస్వామి, సురేష్‌కుమార్, భూక్య శ్రీనివాస్, టీబీ విజయ్‌లు పాల్గొన్నారు.

రోయింగ్ సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికైన హేమంత్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే 42వ రోయింగ్ సీనియర్ నేషనల్ ఛాంపియన్ పోటీలకు నల్లగొండ హేమంత్ ఎంపికైనట్లు జేఎన్‌టీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసముద్రం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన హేమంత్ గతంలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడని పీడీ అశోక్ వివరించారు. నేషనల్ పోటీలకు హేమంత్ ఎంపిక పట్ల జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్, రోయింగ్ ఇండియన్ కోచ్ ఇస్మాయిల్ బేగ్, లయోలా కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డిలతోతోపాటు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత వ్యక్తికి మంగళవారం సీఐ రవి కుమార్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్‌ను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పెసర అశోక్ రెడ్డి కొన్ని రోజుల క్రితం తన ఇంటి నుంచి బయ్యారం సెంటర్‌కు వస్తుండగా మొబైల్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసు వారు వెతికి అతనికి అందజేయడం జరిగిందని సీఐ తెలిపారు.



మోడీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-గార్ల:

ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన మూడు నల్లా చట్టాల రద్దు, నూతన విద్యుత్ సవరణ చట్టం బిల్లు రద్దు హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్‌కేఎం నాయకులు కందుకూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణలు డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా రైతు సంఘాలు, రైతుల అధ్వర్యంలో నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సుదీర్ఘ ఆందోళన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్‌కేఎం అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమం లో వామపక్ష పార్టీల నాయకులు, ఎస్‌కేఎం నాయకులు జి.సక్రు, అలువాల సత్యవతి, జె.వెంకన్న, భాగం లోకేశ్వర్‌రావు, మాన్య, ఎ.రామకృష్ణ, కె.మహేశ్వరావు, ఎ.వీరాస్వామి, వీరభద్రం, మనోహర్, టి.నాగేశ్వర్‌రావు, శంకర్, నాగరాజు, రమేష్, మల్లయ్య, రవి తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లపూస పల్లి విద్యార్థినివిద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవం కన్నుల పండుగగా ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఉదయమే ప్రేయర్‌కి చక్కగా ముస్తాబై వచ్చినటువంటి చాత్ర ఉపాధ్యాయులు ప్రేయర్ నిర్వహించి టైం టేబుల్ ప్రకారం తరగతి గదులకు వెళ్లడం జరిగింది. అనంతరం జరిగినటువంటి సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులు ఉపాధ్యయ వృత్తి గురించి తెలుసుకోవాలని, ఉపాధ్యాయుడు అంటే సమాజంలో అందరితో గౌరవించబడే వృత్తి అని వీరారం పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి నిర్మల అన్నారు. మంగళవారం మరిపెడ మండలం వీరారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాద్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా బానోతు హారిక, ఎంఈవోగా అజ్మీరా కార్తీక్, హెచ్‌ఎంగా చిదుముల సంధ్యలు వ్యవరించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం లక్ష్మీ నిర్మల మాట్లాడుతూ పిల్లలందరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఆర్.మధు, ఎం.రవి, పి.జానకి, వి.వెంకట్, పి.అనిల్ కుమార్, యూ.వెంకట్, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

తునికాకు పనులను వెంటనే ప్రారంభించాలి

- భారీ ప్రదర్శన,..
- అటవీశాఖ కార్యాలయంలో మెమోరాండం

నవతెలంగాణ-గూడూరు

అన్ని యూనిట్లలో తక్షణమే తునికాకు టెండర్లను వేసి తక్షణమే (పనులు చేపట్టాలని కోరుతూ గూడూరు మండల కేంద్రంలో మంగళవారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గూడూరు ఆదర్శ కార్యాలయంలో అందజేశారు ఈ కార్యక్రమం జిల్లా నాయకులు గజ్జి లింగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌని ఐలయ్య. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 20.25 సంవత్సరానికి తునికాకు టెండర్లను వేయడంలో ఆలస్యం అయినందున ఆదివాసి ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే టెండర్లు వేపించి ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, నందిగిరి వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ స్థానిక నాయకులు కొట్టెం అచ్చన్న, వజ్జన్న, వర్రే వెంకన్న, నీలా రజిత, కొట్టెం సమ్మయ్య, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న, జోగ వీరస్వామి, పాపయ్య, టేకుమట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

